ANN తెలుగు

Follow: @ANNTELUGU

28-02-2025

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 88 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## గిన్నిస్ రికార్డులు సృష్టించిన మహాకుంభ మేళ

ప్రపంచ చరిత్రలోనే అద్భుతమైన దృశ్యం- యూపీ సీఎం యోగి

**మహా:** ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభమేళ.. గిన్నిస్ రికార్డులు సృష్టించింది. జనవరి 13వ తేదీన ప్రారంభమైన ఈ మహాకుంభమేళ.. దాదాపు 45 రోజుల పాటు సాగింది. ఈ సందర్భంగా దేశ విదేశాల నుంచి వచ్చిన దాదాపు 66 కోట్ల మందికి పైగా భక్తులు.. ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించి తరించారు. ఈ మహాకుంభమేళ మూడు గిన్నిస్ రికార్డులను నమోదు చేసుకొంది. ఈ మహాకుంభమేళలో భాగంగా హ్యాండ్ పెయింటింగ్ నిర్వహించారు. ఇందులో 10,102 మంది పాల్గొన్నారు.

మిగతా 2లో

టాప్ న్యూస్

### నేడు తెలంగాణకు మీనాక్షి నటరాజన్

- హంగు ఆర్భాటాలకు దూరం
- హడావుడి చేయొద్దని ఆదేశం
- స్వాగత ఫ్లెక్సీలు కడితే చర్యలే



03

### మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చారా?

- అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదు
- ప్రాజెక్టు రిపోర్టు పంపగానే నిధులు వస్తాయా ?
- సీఎంగా ఆ మాత్రం అవగాహన లేకపోతే ఎలా?
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్



03

### తొలి సారి అంతరిక్షంలోకి జర్నలిస్టులు

- మిషన్‌కు లారెన్ సాంచెజ్ నేతృత్వం
- మార్చి తర్వాత మిష్ ఎస్ -31 ప్రయోగం




03



## బసవతారకంలో.. దోపీడీపై పేదోళ్ళ కన్నీళ్ళు

బాలయ్య ఇలాకాలో.. పేదోళ్ళకు దబిడిదిబిడే

సామాన్యులపై లేని కనికరం

- పేరు ట్రస్ట్ ది.. ఆరోగ్యశ్రీ కార్డు అదనం.. పైగా చెప్పిన పైకం చెల్లించకుంటే నో ట్రీట్ మెంట్
- డబ్బులు చెల్లించి.. ట్రీట్ మెంట్ పొందకుండా వెళ్ళిన రోగులెందరో
- ఆంధ్రోళ్ళకు రూమ్ లు.. తెలంగాణోళ్ళకు ఫుట్ పాత్ లు, నేలే దిక్కు అంటున్న పలువురు బాధితులు
- బసవతారకం ఆస్పత్రికి ఎఎన్ఎన్ మహా
- ఎక్స్ క్లూజివ్ కథనం.. శుక్రవారం రాత్రి 8గంటలకు ఎఎన్ఎన్ ఛానల్ లో ప్రసారం



వివరాలు 5లో



# సొరంగంలో రాజకీయం

### టన్నెల్ ప్రమాదంపై బీఆర్ఎస్ ఓవరాక్షన్ కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది చనిపోతే

కేసీఆర్ కనీసం అక్కడికి వెళ్లలేదు

టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

హరీష్ పై విరుచుకు పడ్డ మంత్రి ఉత్తమ్

**నాగర్ కర్నూల్, మహా :** అబద్దాలు, గోబెల్స్ ప్రచారంలో మాజీ మంత్రి హరీష్ రావును మించిన వారెవరూ లేరని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ద్వారా 30 టీఎంసీల నీళ్లు వచ్చేవి కానీ బీఆర్ఎస్ హయాంలో పనులు పూర్తి చేయకుండా వదిలిపెట్టారని మండిపడ్డారు. ఆ పనులు పూర్తి చేసి ఉంటే నల్గొండలో నాలుగు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడటానికి అనుమతిస్తున్నామని... ఎవరినీ తమ ప్రభుత్వం అడ్డుకోవడం

మిగతా 2లో

### ఫొటోలకు ఫోజులివ్వడానికి వెళ్ళారా?

బాధితులకు భరోసా ఇవ్వకుండా ధర్నాలా.. కోడిగుడ్డుపై ఈకలు పీకేపని అవసరమా?

రాజకీయ లబ్దే తప్ప చిక్కుకున్న వారి ప్రాణాలు అక్కర్లేదా?

హరీష్ రావుపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్

02

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా?

ఎందుకింత బాధ్యతారాహిత్యం..?

- టన్నెల్ వద్ద మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు
- సొరంగంలోకి వెళ్ళనీయక పోవడంతో బైఠాయింపు.. నిరసన

వివరాలు 2లో

### కృష్ణ బేసిన్ ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేసింది మీరే

- దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్ లు వివక్షకు గురయ్యాయి
- ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ గురించి ప్రశ్నించే హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదు
- బీఆర్ఎస్ నేతలవి శవాల మీద పేలాలు ఏరుకునే ప్రయత్నం
- బీఆర్ఎస్ హయంలోనే ఎస్ఎల్బీసీ పూర్తి చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు

02


## తెలియదు.. గుర్తులేదు

కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నలకు రిటైర్డ్ ఈఎన్ సి మురళీధర్ సమాధానం

మెమొరీ లాస్ అయ్యానన్న మురళీధర్

నేను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ గుర్తున్నాయంటూ జస్టిస్ ఘోష్ అసహనం

కేసీఆర్ ఆదేశాల వల్లే బ్యారేజీ నిర్మాణ లొకేషన్ మార్పు.. రిటైర్డ్ ఈఎన్ సి నల్ల వెంకటేశ్వర్లు



**మహా:** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ జరుపుతోన్న విచారణ గురువారం వాడి వేడిగా సాగింది. ఈ కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్‌సీలు నల్ల వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, సీడీఓ మాజీ సీఈ నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. తొలుత నల్ల వెంకటేశ్వర్లను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్.. క్రాస్ ఎగ్జామిన్ చేశారు. ఆ క్రమంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ ఎందుకు మార్చారంటూ ఆయన్ని పీసీ ఘోష్ ప్రశ్నించారు. దీంతో నల్లా వెంకటేశ్వర్లు సమాధానమిస్తూ.. గ్రావిటీ కెనాల్ పొడవు తగ్గించడం, కెపాసిటీ పెంచడం, అటవీ భూముల సేకరణ తగ్గించడం, ఎత్తిపోతలు, విద్యుత్ భారం తగ్గించడానికి బ్యారేజిల నిర్మాణ స్థలాలను మార్చినట్లు కమిషన్‌కు ఆయన సోదాహరణగా వివరించారు. అలాగే ఎవరి సూచనల మేరకు లొకేషన్ మార్చారంటూ మరో ప్రశ్నను ఆయనకు కమిషన్ సంధించింది.

మిగతా 2లో




## తెలంగాణ రైజింగ్ ఆగేదేలే..

ప్రపంచంచ స్థాయి నగరంగా హైదరాబాద్

ఏడాదిలోనే అత్యధిక పెట్టుబడులు సాధించాం

ఉద్యోగ కల్పనలో నంబర్ వన్ గా నిలిచాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హెచ్‌సీఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సీఎం

**మహా, హైదరాబాద్:** 'తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు.. నేను చెప్పినప్పుడు ఎవరూ నమ్మలేదు.. ప్రస్తుతం ప్రపంచంచ స్థాయి నగరంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

మిగతా 2లో

### ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

సిట్టింగ్‌పై కాంగ్రెస్ కాన్ఫిడెంట్

- టీచర్ ఎమ్మెల్సీపై బీజేపీ ధీమా
- రెండు స్థానాలపై పీఆర్టీయూ ఆశలు
- స్వతంత్రుల్లోనూ ధీమా
- మార్చి 3న కౌంటింగ్

02



### వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ?

ఎస్సీ, బీసీ, బంజారాలకు ఛాన్స్

**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్‌కు వెళ్ళనుండగా, సామాజికవర్గాల కూర్పు కూడా కీలకం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన సలహాదారుడు, అత్యంత ఆత్మీయులు వేంనరేందర్‌రెడ్డికి ఈ సారి

మిగతా 2లో

### తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వండి

- సామరస్యపూర్వకంగా పంచుకోండి
- తెలంగాణ, ఏపీకి కేఆర్ఎంబి సూచన

05





# సొరంగంలో రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

లేదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పున ప్రారంభిస్తామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశారని మంత్రి మండిపడ్డారు. నీటిపారుదల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని విమర్శించారు. తాము ప్రజాస్వామ్యయుతంగా, పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. కేసీఆర్ హయాంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నించారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. వాళ్ల అస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు. హరీష్‌రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడారా అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ అడిగే నాథుడే లేరన్నారు. ఇప్పుడు హరీష్‌రావు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దకు వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు.

**మీరు విందులు చేసుకుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారు**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జగన్‌తో కుమ్మక్కై ప్రగతి భవన్‌లో విందులు, వినోదాలు చేసుకుంటుంటే జగన్ కృష్ణానదిని దోచుకువెళ్లారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం రూ. 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నీరందించలేదని ధ్వజమెత్తారు. ఎస్ఎల్‌బీసీకి కరెంట్ కట్ చేస్తే డీ ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయని చెప్పారు. అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నారు ఏమి చేశారని ప్రశ్నించారు. హెలికాప్టర్‌లో తిరగాలని తనకు ఏ మాత్రం లేదని.. తాను గతంలో పైలట్‌ను అని గుర్తుచేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల కోసం అత్యంత నిపుణులు కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు అబద్ధాలు అని.. ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. మాజీ ఎంపీ వీహెచ్ కూడా టన్నెల్ వద్దకు వెళ్ళారు.

# ఫొటోలకు ఫోజులివ్వడానికి వెళ్ళారా?

## బాధితులకు భరోసా ఇవ్వకుండా ధర్నాలా

### కోడిగుడ్డుపై ఈకలు పీకేపని అవసరమా?

### రాజకీయ లబ్దే తప్ప చిక్కుకున్న వారి ప్రాణాలు అక్కర్లేదా?

### హరీష్ రావుపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్

**హైదరాబాద్, మహా :** ఎస్ఎల్ బీసీ టన్నల్ వద్ద బీఆర్ఎస్ నేతలు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ మండిపడ్డారు. హరీష్ రావు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేశారు.. కానీ కనీస ఇంగితం లేకుండా మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను వేసుకోని ఎస్ఎల్ బీసీ టన్నెల్ దగ్గరకు వెళ్లి ఆందోళన చేయడం సిగ్గు చేటన్నారు. ప్రతీది రాజకీయం చేయడం, తద్వారా రాజకీయ లబ్ధి కోసం తహతహలాడటం బీఆర్స్ నేతలకు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ టీమ్ లు రేయింబవళ్ళు కష్టపడుతుంటే హరీష్ రావు బృందం అక్కడకు వెళ్లి హడావిడి చేసి, ఫొటోలకు పోజులు ఇస్తూ వారి పనికి ఆటంకం కలిగించకూడదన్న కనీస జ్ఞానం కూడా లేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం నిర్మాణ దశలో ఏ ఒక్క మీడియా సంస్థనైనా అక్కడికి అనుమతి ఇచ్చారా? కిలో మీటర్ల దూరంలో ఆపేసిన చరిత్ర మీది, దీనిపై చర్చకు సిద్ధమా అంటూ హరీష్ రావుకు మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## అంత సమన్వయంతో నిర్మించిన కాళేశ్వరం ఎందుకు కూలింది?

దేశంలోని అన్ని రంగాల రెస్క్యూ టీమ్స్‌తో యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం పని చేయిస్తుంటే ఏమి చేయాలో అర్థం కాక చేష్టలుడిగి కోడి గుడ్డుపై ఈకలు పీకే పని హరీష్ రావు పెట్టుకున్నాడని మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే సమన్వయం లేదని మాట్లాడుతున్నారని, మీరు ఏ సమన్వయంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంత సమన్వయంతో నిర్మించిన కాళేశ్వరం ఎందుకు కూలిపోయిందో హరీష్ రావు చెప్పగలడా ? దానిపై చర్చకు సిద్ధమా? అంటూ నిలదీశారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం సందర్భంలో ప్రాణాలు పోలేదా? ... బాహుబలి మోటార్లు వరద నీటిలో ఎందుకు మునిగాయో చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. ఏది పడితే అది మాట్లాడటం హరీష్ రావుకు అలవాటు అయిందని మండిపడ్డారు. టన్నెల్ వెళ్లి హడావిడి చేసి పత్రికలకు ఫోజు ఇవ్వడం కాదని హితవు పలికారు. సాగునీటి మంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న హరీష్ రావు టన్నల్ లో చిక్కుకున్న వారిని ఎలా కాపాడాలన్న అంశంపై తనకున్న అనుభవాన్ని ప్రభుత్వంతో పంచుకోకుండా రాజకీయ లబ్ధికోసం పాకులాడటం దుర్మార్గమన్నారు.

# కృష్ణ బేసిన్ ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేసింది మీరే

## దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్ లు వివక్షకు గురయ్యాయి

### ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ గురించి ప్రశ్నించే హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదు

### బీఆర్ఎస్ నేతలవి శవాల మీద పేలాలు ఏరుకునే ప్రయత్నం

### బీఆర్ఎస్ హయంలోనే ఎస్ఎల్బీసీ పూర్తి చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదు

### సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నాం.. మంత్రి జూపల్లి కృష్ణారావు

**వనపర్తి, మహా :** కృష్ణా బేసిన్ లోని సాగునీటి ప్రాజెక్ట్ లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేసిందని, మళ్ళీ ఇప్పుడు వచ్చి మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఎంపీ మల్లురవితో కలిసి మంత్రి జూపల్లి మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దక్షిణ తెలంగాణ వరప్రదాయిని లాంటి పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్బీసీ వంటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. కృష్ణా బేసిన్ లోని సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలనే చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి లేదని, ఉద్దేశపూర్వకంగా ఈ ప్రాంత ప్రాజెక్ట్ లకు నిధులు కేటాయించకుండా పనులను పెండింగ్ పెట్టారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల ప్రతి సంవత్సరం 100 టీఎంసీల నీటిని నిలువ చేసుకునే సామర్థ్యాన్ని దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్ లు కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మంజూరైన ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం కాదా?, ఈ ప్రాంత ప్రాజెక్ట్ లను పూర్తి చేయకుండా దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చింది బీఆర్ఎస్ కాదా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరొస్తుందని పెండింగ్ లో పెట్టారా? అని అన్నారు.

**ప్రశ్నించే హక్కు బీఆర్ఎస్ కు లేదు**

ఎస్ఎల్ బీసీ ప్రాజెక్ట్ గురించి ప్రశ్నించే హక్కు, మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ తొమిదన్నర ఏళ్ల తమ పాలనలో ఎందుకు ఎల్ఎల్బీసీ పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీని సందర్శించే నైతిక హక్కు హరీష్ రావు లాంటి స్ నేతలకు లేదని స్పష్టం చేశారు. అప్పుడే మీరు ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని బయటకు తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నామని, 11 సంస్థలకు చెందిన వివిధ రంగాల నిపుణుల పర్యవేక్షణలో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, ఇవాళ లేదా రేపటిలోగా సహాయక చర్యలు పూర్తి అవుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్ఎల్ బీసీ ఘటన స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించలేదని బీఆర్ఎస్ నేతలు చిలుక పలుకులు వల్లిస్తున్నారని, గతంలో కొండగట్టు బస్సు ప్రమాదం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రమాదం, శ్రీశైలం పవర్ హౌజ్ లో ప్రమాదాలు జరిగినప్పుడు కేసీఆర్ కనీసం బయటకు రాలేదన్నారు. ఎస్ఎల్ బీసీ ప్రాజెక్ట్ వయబుల్ కాదని, ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని గతంలో కేసీఆర్ మాట్లాడారని, కానీ కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ నిర్వహణ, విద్యుత్ వినియోగానికి వేల కోట్ల రూపాయాలు ఖర్చవుతున్నాయని, దాంతో పోల్చుకుంటే ఎస్ఎల్ బీసీ రూ. 4 వేల కోట్ల వ్యయంతో 20 టీఎంసీల నీటిని వాడుకుని 3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చని, నీటిని పంపింగ్ చేయాల్సిన అవసరం లేదని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని, శవ రాజకీయాలు చేయొద్దని బీఆర్ఎస్ నేతలకు మంత్రి హితవు పలికారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా?

## ఎందుకింత బాధ్యతారాహిత్యం..?

### టన్నెల్ వద్ద మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు

### సొరంగంలోకి వెళ్ళనీయకపోవడంతో బైఠాయింపు.. నిరసన

**నాగర్‌కర్నూల్ :** ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన జరిగి ఆరు రోజులైనా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాలేదు.. ఎందుకింత బాధ్యతారాహిత్యం..? అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా? అని నిలదీశారు. బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి ఇవ్వలేదు. సహాయ చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ప్రజాప్రతినిధులం మంత్రిని కలవకూడదా..? ప్రమాదానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడకూడదా..? ఇదెక్కడి ప్రజా పాలన..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు వద్దకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డితో పాటు పలువురు నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరిని టన్నెల్ వద్దకు అనుమతించలేదు. దీంతో మంత్రిని కలిసి సలహాలిస్తామని చెప్పినా అంగీకరించకపోవడంతో బైఠాయించి నిరసన తెలిపారు. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా..? ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి నోరెత్తడం లేదు. కృష్ణా జలాలపై మేము నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.



## గిన్నిస్ రికార్డులు సృష్టించిన

# మహాకుంభ మేళ

### ప్రపంచ చరిత్రలోనే అద్భుతమైన దృశ్యం- యూపీ సీఎం యోగి

(మొదటిపేజీ తరువాయి)

వారంత సమైక్యత, సామాజిక సామరస్యం, సమగ్రతలో ఏకత్వం అనే స్ఫూర్తితో తమ భావాలను వ్యక్తపరిచారని మహాకుంభమేళ అధికారిక వర్గాలు తెలిపాయి. లక్షల మందితో ప్రపంచంలోనే అతి పెద్ద యోగాసానాలు వేశారు. లక్షల మంది భక్తులు ఒకే చోట చేరి.. భక్తి స్తోత్రాలను పఠించారు. ఇలా మూడు గిన్నిస్ రికార్డులను నెలకొల్పారు. మహాకుంభమేళ ముగిసిన నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ప్రపంచ చరిత్రలోనే ఇది అపూర్వమైనదని.. ఈ సంఘటన మరపురానిదని అభివర్ణించారు. ఈ మహా కుంభమేళ.. ఇంతటి విజయవంతం కావడానికి దార్శనికులు, సాధువులు, అఘోరాలతోపాటు మత పెద్దల ఆశీర్వాద బలమేనని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు.. ఈ కుంభమేళ అద్భుతమైన దృశ్యంగా మలిచారన్నారు. తద్వారా మొత్తం ప్రపంచానికి ఐక్యతా సందేశాన్ని ఇచ్చినట్లు అయిందన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## సిట్టింగ్‌పై కాంగ్రెస్ కాన్ఫిడెంట్.. టీచర్ ఎమ్మెల్సీపై బీజేపీ ధీమా

### రెండు స్థానాలపై పీఆర్టీయూ ఆశలు

### స్వతంత్రుల్లోనూ ధీమా.. మార్చి 3న కౌంటింగ్

మహా : తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియలో.. చివరి సమయంలో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీగా క్యూలు కనిపించాయి. అయితే.. నాలుగు గంటలలోపు క్యూలో ఉన్నవారికి అధికారులు ఓటేసే అవకాశం కల్పించారు. పట్టభద్రులతో పోల్చితే.. టీచర్సే ఎక్కువగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నట్టు తెలుస్తోంది. వరంగల్‌నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి.. 93.55 పోలింగ్ శాతం నమోదైనట్టు తెలుస్తోంది. నల్గొండలో 90 శాతం పోలింగ్ నమోదు కాగా.. వరంగల్ జిల్లాలో 80 శాతం పోలింగ్ దాటినట్టు తెలుస్తోంది. ఖమ్మం జిల్లాలోనూ 80 శాతం దాటింది. ఇక.. కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికలో.. 77.95 శాతం పోలింగ్ నమోదైనట్టు సమాచారం. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని 15 జిల్లాల్లో మొత్తం 680 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 406 పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు కాగా.. 181 ఉపాధ్యాయుల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా.. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు కలిపి 93 కామన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ మార్చి 3వ తేదీన నిర్వహించనున్నారు. ఇందుకోసం అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలకు తరలించి గట్టి బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో మొత్తంగా 3,55,159 మంది ఓటర్లు ఉండగా.. ఈ స్థానానికి 56 మంది పోటీ చేశారు. అయితే.. ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి ఆల్‌ఫోర్స్ నరేందర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్యే నెలకొంది. ఇక మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. ఈ స్థానంలో 15 మంది బరిలో నిలిచారు. ప్రధానంగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య, పీఆర్టీయూ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, యూటీఎఫ్ టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మధ్య పోటీ నెలకొంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. మొత్తం మూడు స్థానాలకు పోలింగ్ జరిగినప్పటికీ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగింది. ఎవరు గెలిచినా మూడో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 56 మంది అభ్యర్థులు ఉన్నా.. నాలుగు, మూడు స్థానాల్లో నిలిచే అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియతోనే విజేత తేలే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**గెలుపు అవకాశాలు ఎవరికంటే..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటినుంచి బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ ప్రచారం నిర్వహించింది. బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీచేశారు. ఈ ఇద్దరూ విజయంపై ధీమాగా ఉన్నారు. పార్టీ కేడర్‌తో పాటు ఆర్థికంగా బలవంతులు కావడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటికీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపారనేది ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. తుది ఫలితం ఎలాఉన్నా మొదటి మూడు స్థానాల్లో మాత్రం నరేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ నిలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ముగ్గురిలో రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లు అధికంగా పొందిన అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీ వాదం గట్టిగా వినిపించింది. బీసీ సామాజికవర్గానికి చెందిన పట్టభద్రులు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని డిసైడ్ అయితే మాత్రం ప్రసన్న హరికృష్ణ మొదటి లేదా రెండో ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి.. టికెట్ రాకపోవడంతో బీఎస్పీ నుంచి బరిలోకి దిగిన ప్రసన్న హరికృష్ణ వైపు పట్టభద్రులు మొగ్గుచూపారనే ప్రచారం ఎక్కువగా జరుగుతోంది. ప్రధానపోటీ మాత్రం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ మధ్య ఉండొచ్చని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మూడోస్థానానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందనే చర్చ జరుగుతోంది.

**రెండో ప్రాధాన్యత ఓటుతో..**

ప్రసన్న హరికృష్ణ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ సానుభూతిపరుడిగా ఉన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఆయన అధికారపార్టీ వైపే ఉంటారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో కొందరు ప్రసన్న హరికృష్ణకు



లోపాయికారిగా సహకరించారనే ప్రచారం జరిగింది. దీంతో నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన కాంగ్రెస్ సానుభూతిపరులు తప్పకుండా రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంది. అలాగే అంజిరెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నుంచి పోటీచేస్తున్న శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లలో ఎక్కువమంది ప్రసన్న హరికృష్ణకు రెండో ప్రాధాన్యత ఇచ్చే ఛాన్స్ ఉంది. దీంతో రెండో ప్రాధాన్యత ఓటుతో ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం గట్టిగా వినిపిస్తోంది.

మహా పత్రిక 03
ANN తెలుగు
శుక్రవారం, హైదరాబాద్ | 28-02-2025 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM

# తెలంగాణ రైజింగ్ ఆగేదేలే..

(మొదటిపేజీ తరువాయి)




హైదరాబాద్ మాదాపూర్ లో గురువారం హెచ్ సీఎల్ టెక్ నూతన క్యాంపస్ ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మల్టినేషనల్, బడా కార్పొరేట్ సంస్థలు హైదరాబాద్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే అత్యధిక పెట్టుబడులు రాబట్టగలిగామన్నారు. ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, ఎక్కువ ఏఐ వినియోగం తక్కువ ద్రవోల్బణంతో ముందుకు వెళ్తున్నారు చెప్పారు.

**వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీయే లక్ష్యం**

ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, ఎక్కువ ఏఐ వినియోగం తక్కువ ద్రవోల్బణంతో ముందుకు వెళ్తున్నారు సీఎం చెప్పారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని, తాను ముందు చెప్పినప్పుడు... అది సాధ్యం కాదని కొందరు అన్నారన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారని తెలిపారు. మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు... కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్ లో హైదరాబాద్ ను నంబర్ వన్ గా చేశాక... రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నాం.. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదని ప్రజలే అంటున్నారని సీఎం అన్నారు. 'నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం.. ఇవాళ హెచ్ సీ ఎల్ లో ఉన్నాం. గ్లోబల్ కంపెనీగా హెచ్ సీ ఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. హెచ్ సీఎల్ భారతదేశాన్ని గర్వంపడేలా చేస్తోందని 60 దేశాల్లో 2.2 లక్షల మందితో పని చేస్తున్నదని కొనియాడారు. 2007 లో హైదరాబాద్ లో అడుగుపెట్టిన హెచ్ సీఎల్ ఇప్పుడు భారీగా ఎదిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా హెచ్ సీఎల్ కూడా తెలంగాణలో అద్భుతంగా పని చేస్తున్నదన్నారు.

**నైపుణ్యాల కోసమే స్కిల్ వర్సిటీ ఏర్పాటు: మంత్రి శ్రీధర్‌బాబు**

యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. హెచ్‌సీఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలని సీఎం ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అందుకే ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# నేడు తెలంగాణకు మీనాక్షినటరాజన్

## హంగు ఆర్భాటాలకు దూరం

### హడావుడి చేయొద్దని ఆదేశం

### స్వాగత ఫ్లెక్సీలు కడితే చర్యలే



హంగు ఆర్భాటాలకు ఆమె దూరం. పార్టీ నియమావళినే ఆమెకు పరమావధి. ఘన స్వాగతాలకు ఆమె వ్యతిరేకం. ఇవన్నీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ స్పెషల్. శుక్రవారం ఆమె హైదరాబాద్ రానున్నారు. గాంధీభవన్‌లో జరగబోయే పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొంటారు. తన రాక సందర్భంగా నాయకులు ఎవరూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి స్వాగతం పలకొద్దని పార్టీ శ్రేణులకు ఆమె ఆదేశాలు ఇచ్చారు. ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**గాంధీ కుటుంబానికి విశ్వసనీయురాలు**

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర నూతన వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ కోర్ టీమ్‌లో సభ్యురాలు. గాంధీ కుటుంబానికి మరింత విశ్వసనీయురాలు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీపరంగా కాని, ప్రభుత్వ పరంగా కానీ నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను చక్కబెట్టేందుకు మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యతలను అధిష్ఠానం అప్పగించినట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగానే ఇతరులతో పోలిస్తే మాజీ ఎంపీ, రాహుల్ గాంధీ కోర్ కమిటీ సభ్యురాలు అంతటి వ్యక్తి కూడా సాదాసీదాగా జీవనం సాగిస్తారని ఆమెకు దగ్గరగా ఉండే రాష్ట్ర నాయకులు చెబుతున్నారు. ఎలాంటి హంగు ఆర్భాటాలకు పోకుండా సాధారణ వ్యక్తిలా జీవనం సాగిస్తుంటారు.

**హంగు ఆర్భాటాలకు దూరం**

సాధారణంగా రాజకీయ పార్టీల నాయకులు ఏ శుభ సందర్భం వచ్చినా పుట్టిన రోజులు, కార్యక్రమాలు ఇలా ఏవి ఉన్నా కూడా పార్టీ శ్రేణులు వారి నాయకుల ఫోటోలతో నగరంలోను, పార్టీ కార్యాలయం వద్ద, ఆయా నాయకుల ఇళ్ల వద్ద కానీ భారీ ఎత్తున ఫ్లెక్సీలు, గోడ పత్రికలు ఏర్పాటు చేస్తారు. మరికొందరైతే పెద్ద పెద్ద హోర్డింగ్‌లను కూడా ఏర్పాటు చేస్తారు.

# మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చారా?

## అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదు

ప్రాజెక్టు రిపోర్టు పంపగానే నిధులు వస్తాయా?

సీఎంగా ఆ మాత్రం అవగాహన లేకపోతే ఎలా?

నేను అడ్డుకున్న ప్రాజెక్టు ఏదో సీఎం నిరూపించాలని సవాల్

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్



**మహా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, బీజేపీ ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పాడా? ప్రాజెక్టులకు రూపకల్పన చేశాడా? రాష్ట్రాలు ఇలా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో తన మంత్రిత్వ శాఖ గనులపై సమీక్ష నిర్వహించిన కిషన్ రెడ్డి ఆ తర్వాత తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి బుధవారం చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. లేనిది ఉన్నట్టుగా చెప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటైందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి, ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తున్నానని చెప్పారు. బెదిరింపు రాజకీయాలు చేస్తే ఎవరు భయపడేవారు లేరన్నారు. రేవంత్ రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూ లేరని, అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని నమ్మిన వారే ఇపుడు ఆయన ఎలాంటి గాలి మాటలు మాట్లాడుతారో అర్థం చేసుకుంటున్నారన్నారు. నేనేం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దయాదాక్షిణ్యాలతో పార్లమెంట్ లోకి రాలేదన్నారు. నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారిని, రేవంత్ మాటలకు నేను జవాబుదారి కాదన్నారు. రేవంత్ రెడ్డికి నిజంగా దమన్నూ, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేశారు. చేతకాని ముఖ్యమంత్రి, దమ్ము లేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళికతో చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదన్నారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎలా డబ్బులు తెచుకుంటారో కూడా రేవంత్ రెడ్డికి స్పష్టత లేదన్నారు. ఇటీవలే మెట్రో ప్రాజెక్టు వివరాలను కేంద్రానికి పంపారు, అది అన్ని మినిస్ట్రీలకు సర్క్యులేట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఏదో ఇలా పంపగానే అలా అయిపోదని, దానికో సిస్టం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి విరుచుకు పడ్డారు.

# ముగిసిన మహా కుంభమేళా

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్

- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలంటూ భక్తులకు విజ్ఞప్తి
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని



**మహా :** యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు. మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు. అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు.

# తొలిసారి అంతరిక్షంలోకి జర్నలిస్టులు

## మిషన్‌కు లారెన్ సాంచెజ్ నేతృత్వం

### మార్చి తర్వాత మిష్ ఎస్ -31 ప్రయోగం




**మహా:** అంతరిక్షంలోకి తొలి సారిగా ఇద్దరు మహిళా జర్నలిస్టులు ప్రయాణించనున్నారు. జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఆరిజిన్ అనే సంస్థ రూపొందించిన న్యూ షెపర్డ్ స్పేస్ క్రాఫ్ట్‌లో ఈ ఏడాది మార్చి తర్వాత మహిళా జర్నలిస్టులు లారెన్ సాంచెజ్, గేల్ కింగ్ అంతరిక్షయానం చేయనున్నారు. బ్లూ ఆరిజిన్ ఎన్‌ఎస్ 31 మిషన్ ద్వారా మొత్తం ఆరుగురు మహిళా క్రూ అంతరిక్షంలోకి వెళ్లనున్నారు. వీరిలో ఇద్దరు జర్నలిస్టులతో పాటు ప్రముఖ సింగర్ కేటి పెర్రి, అమెరికన్ ఏరో స్పేస్ ఇంజనీర్ ఐషా బోయ్, పౌర హక్కుల కార్యకర్త అమండా న్యూయెయిన్, అమెరికా ఫిల్మ్ ప్రొడ్యూసర్ కెరియానే ఫ్లైన్ ఉన్నారు. వచ్చే మార్చి తర్వాత మిషన్ ఎన్‌ఎస్31 ప్రయోగం ఉటుందని బ్లూ ఆరిజిన్ తెలిపింది.



# ఎండోమెంట్ పరిధిలోకి భాగ్యలక్ష్మి టెంపుల్

## ఎండోమెంట్ ట్రిబ్యునల్ సంచలన నిర్ణయం

### ఈవోను నియమించాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు ఆదేశం

**మహా :** హైదరాబాద్ పరిధిలోని చార్మినార్ భాగ్యలక్ష్మీ దేవాలయం నిర్వహణపై ఎండోమెంట్ ట్రిబ్యునల్ సంచలన నిర్ణయం ప్రకటించింది. భాగ్యలక్ష్మి టెంపుల్ నిర్వహణను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు 110 పేజీల తీర్పు వెలువరించింది. తక్షణమే ఈవోను నియమించాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసింది. టెంపుల్ లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ట్రిబ్యునల్ సూచించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. చార్మినార్ అమ్మవారి దేవాలయం పరిధిలో 1960లో బస్సు ప్రమాదం జరిగింది. అప్పట్లో అమ్మవారి విగ్రహం డ్యామేజ్ అయింది. అయితే, స్థానిక భక్తులు డొనేషన్లు వేసుకొని అమ్మవారి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. ఈ విగ్రహం ప్రతిష్టించిన తర్వాత అమ్మవారిని పోచమ్మగా కాకుండా భాగ్యలక్ష్మీగా పిలుచుకుంటున్నారు. అప్పటి నుంచి భాగ్యలక్ష్మీ టెంపుల్ గా పేరుగాంచింది. కాగా, రాంచంద్ర దాసు శిష్యుడు రాజ్ మోహన్ దాస్ అనే వ్యక్తి కూడా హెరిడిటరీ ట్రస్టు ద్వారా ఈ టెంపుల్ పై అజమాయిషీ చలాయిస్తున్నాడు. అయితే, మహంత్ రాంచంద్ర దాసు కూతురుగా చెప్పుకుంటున్న మహిళ భాగ్యలక్ష్మీ టెంపుల్ పై అజమాయిషీ చలాయిస్తున్న వారిపై కోర్టుకు వెళ్లారు. దీంతో ఆమెకు, రాజ్ మోహన్ దాసుకు మధ్య వివాదం నడుస్తుంది. అమ్మవారి ఆలయానికి ఏటా దాదాపు రూ.12 కోట్ల ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని ప్రభుత్వానికి ఎలాంటి ట్యాక్స్ చెల్లించకుండా కోర్టు కేసుల కోసం వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో ఎండోమెంట్ ట్రిబ్యునల్ కీలక తీర్పు ఇచ్చింది. భాగ్యలక్ష్మి అమ్మవారి టెంపుల్ ను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొస్తూ తీర్పు ఇవ్వడంతో పాటు.. వెంటనే ఈవోను నియమించాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి భాగ్యలక్ష్మి దేవాలయం దేవాదాయశాఖ పరిధి నిర్వహణలోకి వెళ్ళనుంది.

# తెలియదు.. గుర్తులేదు

## కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నలకు రిటైర్డ్ ఈఎన్ సి మురళీధర్ సమాధానం

### మెమొరీ లాస్ అయ్యానన్న మురళీధర్

నేను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ గుర్తున్నాయంటూ జస్టిస్ ఘోష్ అసహనం

కేసీఆర్ ఆదేశాల వల్లే బ్యారేజీ నిర్మాణ లొకేషన్ మార్పు.. రిటైర్డ్ ఈఎన్ సి నల్ల వెంకటేశ్వర్లు



సీఈ నుంచి వచ్చిన సూచనల మేరకే బ్యారేజ్ నిర్మాణ స్థలాలు మార్చినట్లు తెలిపారు. ఇక ఎవరి ఆదేశాల మేరకు బ్యారేజీలో నీరు స్టోర్ చేశారంటూ కమిషన్ ప్రశ్నించగా.. నాటి సీఎం కేసీఆర్ సూచనల మేరకే నీటిని స్టోర్ చేశామని పేర్కొన్నారు. అదే విధంగా పనుల ఆలస్యంగా చేసినందుకు ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా? అని కమిషన్ ప్రశ్నించగా.. అలాంటి పని తాము ఎప్పుడు చేయలని కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు సమాధానమిచ్చారు. బ్యారేజ్‌ల నిర్మాణ సమయంలో సరిగ్గా మానిటర్ చేయలేదని ఒప్పుకుంటారా ? అన్న కమిషన్ ప్రశ్నకు .. బ్యారేజ్ నిర్మాణ సమయంలో తాను తరచూ వెళ్లేవాడినని ఆయన స్పష్టం చేశారు.

**మురళీధర్ కు క్లాస్**

మరోవైపు రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రతి ప్రశ్నకు రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావు తెలియదు.. గుర్తు లేదంటూ సమాధానమిచ్చారు. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కొంత అసహనం వ్యక్తం చేస్తూ.. మీరు ఎప్పుడు విధుల నుంచి రిటైర్ అయ్యారంటూ మురళీధర్ రావును సూటిగా ప్రశ్నించారు. తాను 2024, ఫిబ్రవరిలో రిటైర్డ్ అయ్యానంటూ మురళీధర్ రావు సమాధానమిచ్చారు. దీంతో మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తాను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయన్నారు. మీరు అప్పుడే మరిచిపోయారా? అంటూ జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాను మెమొరీ లాస్ అయినట్లు మురళీధర్ రావు సమాధానమిచ్చారు. దీంతో పుస్తకాలు చదివితే జ్ఞాపకశక్తి పెరుగుతుందంటూ రిటైర్డ్ ఈఎన్‌సీ మురళీధర్ రావుకు కమిషన్ సూచించింది.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలి
- ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా
- జగ్గన్నపేట బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీవో

**ములుగు, మహా :** విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం మెనూ ప్రకారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా సూచించారు. గురువారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి ఐటీడీఈఈ వీరభద్రంతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. కిచెన్, డైనింగ్ ఏరియాను పరిశీలించి ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లను ఆదేశించారు. ప్రతీసారి విద్యార్థులకు వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులలో నిర్వహించాల్సిన పనిలో నాణ్యత పాటించాలని, పెయింటింగ్‌తో అదనపు టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. డార్మిటరీ భవనంలో కిటికీలకు మెష్‌ను అమర్చాలని, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్‌ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జీసీసీ రికార్డులు తనిఖీ చేసి ఆహారపదార్థాల నిర్వహణ, రోజువారీ మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈఈ డి.వీరభద్రం, డిప్యూటీ ఈఈ ప్రశాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 1 నుంచి 11 వరకు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

## 7న ఎదుర్కోలు.. 8న తిరుకళ్యాణోత్సవం.. 9న దివ్య విమాన రథోత్సవం



**మహా :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఆలయంలో మార్చి 1 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మార్చి 7న ఎదుర్కోలు మహోత్సవం, 8న తిరు కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 9న దివ్య విమాన రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయంలో కళ్యాణాలు, హోమాలు, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చణ సేవలను రద్దు చేసినట్లు యాదగిరిగుట్ట ఆలయ అధికారులు తెలిపారు. కాగా, యాదగిరిగుట్టలో పంచనారసింహస్వామి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ ఏడాదితో 70 సంవత్సరాలు పూర్తవుతాయి. ఇక, కృష్ణశిలతో పునర్నిర్మితమైన ఆలయంలో మూడోసారి ఈ వేడుకలు జరగనున్నాయి. తాజాగా, 50.5 అడుగుల ఎత్తు, ఐదంతస్తుల కృష్ణశిల విమాన గోపురం బంగారు కవచాలతో రూపొంది మహా దివ్యంగా దర్శనమిస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1న ప్రారంభమై 11న సహస్ర ఘటాభిషేకంతో ముగుస్తాయి. కాగా, యాదగిరిగుట్టలో నరసింహస్వామివారు ఉగ్ర, జ్వాల్వా, యోగ, గండబేరుండ, శ్రీలక్ష్మీ సమేత నారసింహుడిగా ఈ క్షేత్రంలో కొలువై ఉన్నారు. ఉగ్ర ఆకృతిలో వ్యాఘ్ర రూపంలో భయాన్ని తొలగిస్తారు. బాధల నుంచి విముక్తి కలిగించే దయామయుడిగా అఖండ జ్యోతి స్వరూపంలో అభయమిస్తారు. నమ్మి కొలిచిన వారికి కొంగు బంగారమై గండబేరుండ రూపంలో దర్శనమిస్తారు. యోగ ముద్రలో భక్తులకు మానసిక ప్రశాంతత కలిగిస్తూ యోగానంద నారసింహుడిగా పూజలందుకుంటారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగినట్లుగా ప్రభుత్వం, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## ఆసక్తికరంగా మాట్లాడితేనే రాణింపు

ఆర్‌జే కృష్ణకీర్తి వివిధ భారతిలో పనిచేస్తున్నారు. రేడియో రంగంలో ఆమెకంటూ ప్రత్యేక స్థానం సాధించారు. ఆమె మాట్లాడుతూ ఈ రంగంలోకి రాకముందు ఎప్పుడూ రేడియో వినలేదు. ఆడిషన్స్ జరుగుతున్నాయనే విషయం తెలిసి, ట్రై చేద్దామని వెళ్లాను. పదకొండేళ్లుగా రేడియోకి అంకితమైపోయాను. గుడ్ ఈవెనింగ్ ట్విన్ సిటీస్ అని రెయిన్‌బోలో వర్క్ చేశాను. ఇప్పుడు వివిధ భారతిలో సాయంకాలం 5 గంటల నుంచి షో చేస్తున్నాను. సినిమా, వైరల్ న్యూస్, ట్రాఫిక్ అప్డేట్స్, యూత్ ట్రెండ్స్, గాసిపింగ్, కరెంట్ టాపిక్స్ ఇలా అన్నింటి గురించి చెబుతుంటాను. ఎలా మాట్లాడాలి, ఏం మాట్లాడాలి, ఎదుటివారిని మెప్పించేలా నన్ను నేను ఎలా మార్చుకోవాలనే విషయాలు రేడియోకి వచ్చాకే తెలుసుకున్నాను. ఏ చిన్న విషయమైనా తక్కువ సమయంలో క్రియేటివ్ గా, ఆసక్తికరంగా అనిపించేలా చెప్పగలగడం రేడియో ఇచ్చిన వరంగా భావిస్తున్నాను.





# మాటల మాంత్రికులు

## శ్రోతల ఆత్మీయులు

**హలో గుడ్ మార్నింగ్ అంటూ కోకిలలా కమ్మని కంఠస్వరంతో ఆలపించే వసంత గీతంలా.. మధురమైన స్వరంతో వినిపిస్తున్నారు.. నిత్యం శ్రోతలను మైమరిపిస్తున్నారు.. ఎఫ్ఎంలు, ఆకాశవాణి రేడియో జాకీలు నిరంతరం శ్రోతలను మాటలతో మంత్రముగ్ధులను చేస్తున్నారు. కంప్యూటర్ల యుగంలో రేడియో పని అయిపోయిందని అందరూ అనుకున్నారు కానీ.. కొన్నేళ్లుగా వైవిధ్య కార్యక్రమాలతో శ్రోతలను ఆకట్టుకుంటున్నాయి. పైగా శ్రోతల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. రేడియో జాకీలుగా ఉద్యోగులు.. ఉన్నత చదువులు చదివిన.. చదువుతున్న వారు సైతం ఈ రంగంపై ఆసక్తి చూపుతున్నారు. సామాజిక బాధ్యతతో కూడిన పలు కార్యక్రమాలను ప్రసారం చేస్తూ సందేశం ఇస్తున్నారు. ట్రెండ్ సెట్ చేస్తున్న రేడియో జాకీలు సూపర్ ఉమెన్స్ మహారాణిల గురించి ప్రత్యేకం.**


## అమెరికాలో సురభి రాజేశ్వరి

ఆడవాళ్లలో కొందరు ప్రత్యేకం.. రాజేశ్వరి ఉదయగిరి ఆ కోవకే చెందుతారు. మనసుకు నచ్చిన పని కష్టమైనా ఇష్టంగా చేయటం ఆమె అలవాటు. ఐటీ ఉద్యోగాన్ని వదిలేసి అమెరికాలో తొలి తెలుగు ఎఫ్ఎం రేడియో 'సురభి'ని స్థాపించారు. తన ప్రస్థానంలోని సవాళ్లు, వాటిని అధిగమించడానికి చేస్తున్న ప్రయత్నాలు ఆమె మాటల్లో..

"నాకు చిన్నప్పటి నుంచి కళలంటే ఇష్టం. ఆల్ఇండియా రేడియోలో ఆర్టిస్టుగా, టెలివిజన్‌లో యాంకర్‌గా, సీరియల్స్‌లో నటిగా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా ఇలా ఎన్నో చేశాను. 18 ఏళ్లుగా డల్లాస్‌లో ఉంటున్నా. ఒక విధంగా నాకు డల్లాస్ మెట్టినిల్లు. మెరికాలో తొలి తెలుగు ఎఫ్ఎం రేడియో 'సురభి'ని స్థాపించాను. కానీ మొదట్లో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. రేడియో స్టేషన్‌కు కావాల్సిన ఆర్థిక, మానవ వనరులు, పరికరాలు ఇలా అనేక సవాళ్లు ఎదురయ్యాయి. పరికరాలైతే కొంటాం. కానీ చురుకైన రేడియో జాకీలు దొరకటం కష్టం. పైగా మాది అప్పుడప్పుడే ఏర్పాటు చేసిన రేడియో స్టేషన్. వారికి డబ్బులు ఇవ్వలేం. అందువల్ల వలంటీర్లతో పని నడిపించాలి. పైగా మా రేడియో స్టేషన్ డల్లాస్‌లో ఉంది. అక్కడ తెలుగువారు ఎక్కువ మందే ఉన్నారు. కానీ వలంటీర్లుగా ఎంత మంది వస్తారో తెలియదు. ఇలాంటి సమస్యలన్నీ ఒక దాని వెనక ఒకటి అధిగమిస్తూ వెళ్లా. అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చుకున్నా. వలంటీర్ల కోసం ప్రకటన ఇచ్చిన వెంటనే విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. వారిలో కొందరికి ముందే ట్రైనింగ్ ఇచ్చాను. నిరంతరాయంగా పనిచేసే రేడియో స్టేషన్‌ను నడపడమంటే అంత సులభం కాదు. భిన్నమైన కంటెంట్ శ్రోతలకు అందివ్వాలి. ఉదయం నుంచి రాత్రి దాకా వార్తలు, పాటలు, స్పోర్ట్స్, ఇంటర్వ్యూలు, చర్చావేదికలు, గేమ్‌షోలు... ఇలా శ్రోతలను అలరిస్తూనే ఉండాలి. మొత్తానికి మంచి గుర్తింపు వచ్చింది. ఉద్యోగాన్ని వదిలేసి రేడియోని నడపాలని నిర్ణయించుకున్నా. ఇది నా జీవితంలో తీసుకున్న పెద్ద నిర్ణయాల్లో ఒకటి అని వివరించారు.

## కళ్లతో చూసినదాన్ని గొంతులో పలికిస్తా..

పదేళ్లుగా రేడియో మిర్చిలో ఆర్.జె.గా చేస్తున్నట్లు స్వాతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ 'రోజూ చూసేవే.. విన్నవే.. నా ఫ్రెండ్స్‌తో ఎలాగైతే చెబుతానో... శ్రోతలతో కూడా అలాగే మాట్లాడుతుంటాను. కొన్నాళ్ల వరకు నా మాటలను మాత్రమే విన్నవారికి ఇప్పుడు. సోషల్ మీడియా ద్వారా కనిపిస్తున్నాను కూడా. ఆర్ జె అంటే మాట్లాడటం ఒకటేనా.. నవ్వించడానికి ఏం చేయచ్చు నన్ను నేను ప్రూవ్ చేసుకుంటున్నాను. క్రియేటివిటీ ఉన్నవారే ఈ రంగంలో ఉండగలరు. ఎంత హ్యాపీగా మాట్లాడినా పర్సనల్ ఎమోషన్స్ అడ్డు పడుతుంటాయి. అలాంటప్పుడు ఆ విషయాన్ని కూడా శ్రోతలతో పంచుకుంటాను' అని చెప్పారు. 'ఈ రోజు అస్సలు బాగోలేదు, ఇంట్లో డిష్యూ డిష్యూం.. కానీ ఏం చేస్తాం. ముందుగా ఓ రెండుపాటలు వినేసి లైట్ తీసుకుందాం...' ఇలా రోజువారి అంశాలకు హ్యాపీనెస్‌ను జతచేసి శ్రోతలకు ఇవ్వడానికి తపిస్తూనే ఉంటాను. నవరాత్రుల టైమ తొమ్మిది మంది విభిన్నరంగాలలో విజయాలు సాధించిన మహిళలతో షో చేశాను. శ్రోతల్లో కొందరిని స్టూడియోకి పిలిచి, ట్రైనింగ్ ఇచ్చి మరీ వారి చేత మాట్లాడించాం. ఆర్‌జే స్వాతి... తో... అని షోలో మొదలుపెట్టే మాటలు, మిర్చి శకుంతల డ్రామా.. చాలా పేరు తెచ్చాయి. కళ్లతో చూసినదాన్ని గొంతులో పలికిస్తా. అదే అందరినీ కనెక్ట్ చేస్తుంది అని వివరించారు.





## నవరసాలు పలికిస్తేనే పసందు..

ఆర్‌జే దీప ఆల్ ఇండియా రేడియోలో పనిచేస్తున్నారు. శ్రోతలను కట్టిపడేయడంలో దిట్ట. ఆమె మాట్లాడుతూ 'రేడియో అనగానే క్యాజువల్గా మాట్లాడేస్తున్నారు అనుకుంటారు. కానీ, ఇందులో సృజనాత్మకత, ఉచ్చారణ, భావ ప్రకటనతో పాటు నవరసాలు పలికించాలి. కొన్ని సందర్భాలలో ఇంటి వాతావరణం సరిగా లేకపోయినా, ఎక్కడ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నా ఆ ప్రభావం పనిలో పడకూడదు. నా గొంతు వేల మంది వింటున్నారు అనే ఆలోచనతో అలెర్ట్ గాఉండాలి. హైదరాబాద్ బి కేంద్రంలో యువవాణి ప్రోగ్రామ్ నుంచి నేటి వరకు పద్దెనిమిదేళ్లుగా ఆకాశవాణిలో పని చేస్తున్నాను' అని తెలిపారు ఆర్‌జే దీప. ఇన్నేళ్ల నా అనుభవంలో సినిమాతారలు, సాహిత్యకారులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, వైద్యులు... ఇలా అన్ని రంగాలలో ఉన్న ప్రముఖుల అంతరంగాలను ఆవిష్కరించాను. చిన్నవాళ్ల నుంచి పెద్దవాళ్ల వరకు అందిరినీ నా వాయిస్‌తో అలంరించాను అని గర్వంగా ఉంది. ఆర్మీడే, ప్రధానమంత్రి యోజన పథకాలు, బ్యాంకు, వైద్యం, సమాజంలో బర్నింగ్ ఇష్యూస్... లాంటి వాటిని లైవ్ కవరేజ్ లుగా ఇచ్చాను. బెస్ట్ ఆర్.జె. అవార్డులూ అందుకున్నాను. రేడియో అంటే గలగల మాట్లాడటమే కాదు సాంకేతిక సామర్థ్యంతో పాటు అన్ని స్థాయుల వారిని కలుపుకుంటూ పనిచేయాలి' అని వివరించారు.



# బసవతారకంలో.. దోపిడీపై పేదోళ్ళ కన్నీళ్ళు

## బాలయ్య ఇలాకాలో.. పేదోళ్ళకు దబిడిదిబిడే

సామాన్యులపై లేని కనికరం

- పేరు ట్రస్ట్ ది.. ఆరోగ్యశ్రీ కార్డు అదనం.. పైగా చెప్పిన పైకం చెల్లించకుంటే నో ట్రీట్ మెంట్
- డబ్బులు చెల్లించి.. ట్రీట్ మెంట్ పొందకుండా వెళ్ళిన రోగులెందరో
- ఆంధ్రోళ్ళకు రూమ్ లు.. తెలంగాణోళ్ళకు ఫుట్ పాత్ లు, నేలే దిక్కు అంటున్న పలువురు బాధితులు
- బసవతారకం ఆస్పత్రికి ఎఎన్ఎన్ మహా
- ఎక్స్ క్లూజివ్ కథనం.. శుక్రవారం రాత్రి 8గంటలకు ఎఎన్ఎన్ ఛానల్ లో ప్రసారం

**(మహా ప్రత్యేకం):** బాలయ్య.. బసవతారకం ఆస్పత్రికి బాధితుల వినతుల మేరకు ఏఎన్ఎన్ వెళ్ళింది. పేదోళ్ళ నుండి వేలకు వేలు ఆస్పత్రి సిబ్బంది వసూలు చేస్తూ రోగం చెప్పకుండా ఇంటికి పంపించిన సంఘటనలు కోకొల్లలు. ఇలాంటి బాధితులు ఆస్పత్రి ముందే ఎఎన్ఎన్ కు చెప్పుకుని కన్నీటిపర్యంతమయ్యారు. తెలంగాణ నడిబొడ్డు హైదరాబాద్ లో ఆస్పత్రి ఉన్నా ఆంధ్రా ప్రాంతం నుండి వచ్చిన వారికి రూమ్ లు, బెడ్లు ఇస్తూ తెలంగాణ వాళ్ళను ఫుట్ పాత్ ల మీద పడుకోమంటున్నారని పలువురు చెప్పారు. ఇక రికమండేషన్ కు ఓ రూలు.. సామాన్యులను చులకనగా నిర్దయగా చూసే సంప్రదాయం ఉందని పలువురు ఎఎన్ఎన్ కు చెప్పారు. భూములు అమ్ముకుని, బంగారం అమ్ముకుని వచ్చిన రోగులు అనేకమంది ఇంకా పైసలు సరిపోలేదని, ట్రీట్ మెంట్ చేయకుండానే తీసికెళ్ళిపోతున్నామని పలువురు చెప్పారు. పేరు గొప్పగా ఉన్న.. సేవ మాటున దోపిడీ కూడా ఎక్కువే చేస్తున్నారని, ట్రస్ట్ పేరు చెప్పి చేస్తున్న సాయమేంటని, ఆరోగ్యశ్రీ తీసుకుంటున్నారు.. మళ్ళీ అదనపు పైసలు వేలకు వేలు ప్రతీసారీ అడుగుతున్నారు. ఇది బాలయ్య బాబుకు తెలిసి జరుగుతుందా.. లేక ఇక్కడ



సిబ్బంది చేస్తున్నారా? కానీ ఇటీవల కాలంలో ఆస్పత్రి నిర్వహణ ఠాగూర్ సినిమాను మించిన పీడన సీన్లు కనబడేలా ఉందని చెబుతున్నారు. కార్పోరేట్ ఆస్పత్రిని మించిన దోపిడీ జరుగుతోందని ఎఎన్ఎన్ మహా ముందు చెప్పారు. క్యాన్సర్ బాదిత కుటుంబాల కన్నీళ్ళ కారణాలు తెలుసుకుని.. ఆస్పత్రి నిర్వహణ మెరుగుపరచాలని బాధిత కుటుంబాలు కోరుకుంటున్నాయి. ఎఎన్ఎన్ నర్సయ్య తాత పట్టిన బసవతారకం దోపిడీ గుట్టు.. మీ ఎఎన్ఎన్ లో.. శుక్రవారం రాత్రి 8గంటలకు.

# తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వండి

## సామరస్యపూర్వకంగా పంచుకోండి.. తెలంగాణ, ఏపీకి కేఆర్ఎంబి సూచన



**హైదరాబాద్:** కృష్ణానది యాజమాన్య బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. శ్రీశైలం నాగార్జునసాగర్లలో ఉన్న నీటిని రెండు తెలుగు రాష్ట్రాలు వివాదాలు లేకుండా సామరస్య పూర్వకంగా పంచుకోవాలని బోర్డు దిశా నిర్దేశం చేసింది. మొదటగా తాగునీటి అవసరాలకు ప్రయారిటీ ఇవ్వాలని రెండు రాష్ట్రాలకు బోర్డు సూచించింది. పంటల సాగు కీలక దశలో ఉన్నందున.. అవసరానికి అనుగుణంగా వృథా కాకుండా నీటిని వాడుకోవాలని తెలిపింది. ఎవరికి ఎంత నీటి అవసరం ఉంటుందో ప్రతి 15 రోజులకు ఒకసారి భేటీ కావాలని బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం సాగర్ నుంచి ఏపీ 7వేల క్యూసెక్కులు, తెలంగాణ 9వేల క్యూసెక్కుల వాటర్ డ్రా చేసుకుంటున్నట్లు పేర్కొంది. శ్రీశైలం నుంచి 2, 200 క్యూసెక్కుల నీటిని ఏపీ తీసుకుంటుంది. శ్రీశైలం నుంచి తెలంగాణ కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా 2,400 క్యూసెక్కులు డ్రా చేసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. రెండు ప్రాజెక్టులలో ఉన్న 70 టీఎంసీలను సమ్మర్ వరకు పొదుపుగా వాడుకోవాలని కృష్ణానది యాజమాన్య బోర్డు సూచనలు చేసింది.

# రేవంత్‌రెడ్డికి కేసీఆర్ ఫోబియా..

## అప్పులు.. ఆదాయంపై అబద్ధాలు.. మా కుటుంబం మీద దాడి తప్ప మరొకటిలేదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫైర్

**మహా, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన నేపథ్యంలో, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గురువారం మీడియాతో కవిత మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రస్తుతం కేసీఆర్ ఫోబియాలో ఉన్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కు వడ్డీలు కడుతున్నామని చెప్పడం, వాస్తవాలను వక్రీకరించడం తప్ప మరేదీ కాదన్నారు. 202425 కాగ్ రిపోర్ట్ ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం ఏడాదికి రూ. 22,000 కోట్ల వడ్డీలు కట్టిందని, కానీ దీనికి కారణం గత ప్రభుత్వ పాలన కాదని కవిత స్పష్టం చేశారు. కేసీఆర్ 4.3లక్షల కోట్ల అప్పులు చేశారని.. పెట్టిన ఖర్చు, అభివృద్ధి కూడా మేం అనేక పర్యాయాలు చట్టసభలలో వెల్లడించామని గుర్తు చేశారు. రాష్ట్రానికి 18వేల కోట్ల ఆదాయం వస్తుందని ఢిల్లీలో రేవంత్ రెడ్డి చెప్పారని..యావరేజీగా చూస్తే 12వేల కోట్ల ఆదాయం వస్తుందని తేలిందని.. మరి ఎందుకు సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని కవిత ప్రశ్నించారు. కట్టని అప్పులు కడుతున్నామని..పెరగని ఆదాయం పెరిగిందని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడం విస్మయం కలిగించిందన్నారు.

**హైడ్రాయే కారణం..**

రాష్ట్ర ఆదాయం పడిపోవడానికి హైడ్రా కారణమని కవిత ఆరోపించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం 18వేల కోట్ల అంచనా నుంచి 5,800కోట్లకు పడిపోయిందని.. అయినా అరాచకం ఆపకుండా మలక్ పేటలో నిన్న ఇళ్లు కూల్చారన్నారు. హైడ్రాతో హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్ నాశనం చేస్తున్నారన్నారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులు కేసీఆర్ హయాంలో మూలనపడేయడంతోనే ఇప్పటి ప్రమాదానికి కారణమని రేవంత్



రెడ్డి ఆరోపించడం సత్యదూరమని కవిత మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులకు సాంకేతిక అడ్డంకుల గురించి గతంలో కేసీఆర్ స్పష్టంగా అప్పటి ప్రతిపక్ష నేత జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిప పక్షానికి చెప్పారని కవిత తెలిపారు. అప్పట్లో కాంట్రాక్టర్ కు 100కోట్లు ఇచ్చారని..కరోనా సమయంలో మరోసారి అఖిల పక్షం సాక్షిగా కేసీఆర్ మరో 100కోట్ల ఇచ్చారన్నారు. టీడీపీ, కాంగ్రెస్ పాలనలో 30ఏళ్లలో 3,340కోట్లు ఖర్చు చేస్తే..కేసీఆర్ పదేళ్లలో 3,890కోట్లు ఖర్చు చేసి 11.5కిలోమీటర్ల సొరంగం త్రవ్వారని..ఇంత ఖర్చు చేసి పనులు చేస్తే కేసీఆర్ ప్రభుత్వం అసలే పని చేయలేదని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడం విడ్డూరమన్నారు.


**పదేపదే ఢిల్లీకి వెళ్లినా..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రాజెక్టులు కొట్టుకపోయాయని.. మెగా కృష్ణారెడ్డి సుంకిశాల ప్రాజెక్టు కూలిపోతే ఆర్టీఐ సమాచారం అడిగితే దేశ భద్రత సాకు చెప్పి నిరాకరించారని కవిత ఎద్దేవా చేశారు. ఏమన్నంటే పదేపదే ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలుస్తారని..అయినా నిధులు సాధించడం లేదని..రాహుల్ గాంధీ ఆయనకు అపాయింట్మెంట్ ఇవ్వడంలేదని.. ప్రతిపక్ష నేతగా ఆయన కూడా రాష్ట్రానికి నిధులపై కేంద్రాన్ని ప్రశ్నించడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రధానిని కలిశాక రాష్ట్రానికి వచ్చిందేమిటని ప్రశ్నిస్తే.. బయటకు వచ్చాక బీఆర్ఎస్ పనైపోతుందని..వరుస చావులు, కేసులంటూ ఏదేదో మాట్లాడారన్నారు. దీనిని చూస్తే ప్రధాని, సీఎంలు బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కలిసిపోయారని తెలిపోతుందన్నారు. ఎంతసేపు కల్వకుంట్ల కుటుంబంపై కేసులు, వేధింపులు ఎట్లా చేయాలనే రేవంత్ రెడ్డి పని పెట్టుకున్నాడన్నారు. ప్రధానిని కలిసిన తర్వాత తన సోదరుడు తిరుపతి రెడ్డి తన నియోజకవర్గ ఇంచార్జి అని సీఎం చెప్పుకున్నారని..పార్టీ పరంగా ఇంచార్జి అయితే మాకు ఇబ్బంది లేదు.. కానీ అధికారిక సమావేశాల్లో ఎందుకు పాల్గొంటున్నారని..తిరుపతి రెడ్డికి కలెక్టర్ ఎందుకు ఎదురెళ్లి స్వాగతం చెబుతున్నారని..రాజ్యాంగేతర శక్తులను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నట్లు కాదా? అని ప్రశ్నించారు. మా కుటుంబంలో అధికారికంగా, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల్లో ఎన్నికయ్యి ప్రజాసేవ చేస్తున్నామని..ముఖ్యమంత్రి సోదరులు ఇష్టారీతినా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి నిధుల సాధనలో అడ్డుపడుతున్నారన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలపై కవిత స్పందిస్తూ ఆర్ఎస్ఎస్ సీఎం రేవంత్ రెడ్డికి, బీజేపీకి మధ్య మంచి సంబంధాలున్నాయని వారిద్దరు కలిసే పరస్పరం సహకరించుకుంటు పనిచేస్తున్నారన్నారు. అందుకే ఫిరాయింపు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా తీర్పు ఎలా వస్తుందన్న మాటలే నిదర్శనమని కవిత ఆరోపించారు. ప్రధాని మోదీ డైరెక్షన్ లో ఆర్ఎస్ఎస్ రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని.. బీజేపీ, కాంగ్రెస్ లు ఎంపీ, ఎమ్మెల్యేలో ఎన్నికల్లో కలిసి పనిచేశారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీనే కాపాడుతుందని..మేం ఏదైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కేంద్ర మంత్రులు మమ్మల్ని విమర్శిస్తుంటారని కవిత చెప్పుకొచ్చారు.

# వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ?

## ఎస్సీ, బీసీ, బంజారాలకు ఛాన్స్

(మొదటిపేజీ తరువాయి)



ఎమ్మెల్సీ పదవి దక్కుతుందనే ప్రచారం పార్టీలో ఉంది. 2014లో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికే.. రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ముఖ్యమంత్రికి తోడుగా, సహచరుడిగా తన శక్తిసామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించారు. ఆయనకు ఎమ్మెల్సీ ఇవ్వడం న్యాయమన్న చర్చ పార్టీలో ఉంది. మరోవైపు నాలుగు స్థానాలుంటే ఎస్సీ నుండి ఒకరికి, బిసి నుండి ఒకరికి, బంజారా నుండి ఒకరికి ఇచ్చే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. పార్టీ భవిష్యత్తు అవసరాల రీత్యా హైదరాబాద్ కు ఒకటి,. ఆదిలాబాద్ ఒకటి పార్టీని బలోపేతం చేసే నాయకత్వానికి పదవులు ఇవ్వాలన్న చర్చ కూడా జరుగుతోంది. వివిధ సామాజిక వర్గాల నుండి దాదాపు 20మంది పేర్లు వినబడుతున్నాయి. ఎస్సీలలో అద్దంకి దయాకర్, సంపత్ కుమార్ , ఎస్టీల లో బెల్లయ్య నాయక్ పేరు ప్రచారంలో ఉంది. బీసీలలో అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్ తో పాటు అనేకపేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ స్థానానికి గట్టిపోటీ ఉంది. దాసోజు శ్రవణ్, సిట్టింగ్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి.

# మల్లంపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం

## బైక్ ను ఢీకొట్టిన లారీ

### బైక్ పై ప్రయాణిస్తున్న భార్యా భర్తలు మృతి

**మల్లంపల్లి,మహా ;** మల్లంపల్లి మండల కేంద్రంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న భార్యా,భర్తలు అక్కడికక్కడే మృతిచెందారు. .స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావు పేటకు చెందిన ఎండి మహమ్మూద్ (53) , షహిన (45) దంపతులు తమ కుమారుడితో కలిసి అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ కు పని నిమిత్తం వెళ్ళారు. అక్కడి నుంచి సంచరించుకుంటూ తమ సొంత ఊరికి బయలు దేరారు.ఇద్దరు భార్యాభర్తలు ఒక బైక్ పై,మరో బైక్ పై తమ కుమారుడు మల్లంపల్లి నుంచి బుధరావు పేటకు బయలు దేరారు. ఈ క్రమంలో మల్లంపల్లి లోని నర్సంపేట రోడ్ జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ బలంగా బైక్ ను ఢీ కొట్టడంతో ఇద్దరు భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సమయంలో కుమారుడు పక్కనే ఉన్నప్పటికీ ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో మిగిలి పోయాడు. తన కళ్ళ ముందే తల్లిదండ్రుల ఇద్దరు ప్రాణాలు గాలిలో కలిసి పోవడం చూసి గుండెలు పగిలేలా రోదించాడు.ఈ క్రమంలో విషయం తెలుసున్న ఎస్సై వెంకటేశ్వర్ ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన జరిగిన తీరును పరిశీలించారు.అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృత దేహాలను ములుగు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలి
- ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా
- జగ్గన్నపేట బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీవో



**ములుగు, మహా :** విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం మెనూ ప్రకారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా సూచించారు. గురువారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి ఐటీడీఏ ఈఈ వీరభద్రంతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. కిచెన్, డైనింగ్ ఏరియాను పరిశీలించి ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లను ఆదేశించారు. ప్రతీసారి విద్యార్థులకు వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులలో నిర్వహించాల్సిన పనిలో నాణ్యత పాటించాలని, పెయింటింగ్‌తో అదనపు టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. డార్మిటరీ భవనంలో కిటికీలకు మెష్‌ను అమర్చాలని, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్‌ల మరమ్మత్తులు చేపట్టాలన్నారు. జీసీసీ రికార్డులు తనిఖీ చేసి ఆహారపదార్థాల నిర్వహణ, రోజువారీ మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈఈ డి.వీరభద్రం, డిప్యూటీ ఈఈ ప్రశాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఎరువుల కొనుగోలు కేంద్రాలు

# నిత్యం తెరిచి ఉంచాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం



**మహా:** రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతులకు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను, సహకార సంఘాల అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మార్కెఫెడ్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను ఎరువుల లభ్యతపై సమీక్ష జరుపుకుంటూ రైతులకు కావలిసిన యూరియాను ఇకముందు కూడా ముందస్తుగా తెప్పించి అందుబాటులో ఉంచాలని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర వ్యవసాయశాఖ సంచాలకులు గోపి , అడిషనల్ డైరెక్టర్, ఎరువుల విభాగాన్ని పర్యవేక్షించే అధికారులు, ఏజెన్సి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పంపిణీపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల వారికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొంటూ, పంటకాలము కంటే ముందే మార్క్ ఫెడ్ దగ్గర ప్రారంభ నిల్వలు ఉంచుకొని, రోజు వారీ నివేదికల ఆధారంగా కట్టుదిట్టంగా అన్ని జిల్లాలకు రానున్న పదిరోజులకు సరిపడా యూరియాను ముందుగానే సరఫరా చేయాలన్నారు. పంపిణీలో నిరంతరం పర్యవేక్షించినప్పటికీ, కొంతమంది స్వప్రయోజనాల కోసం కొన్ని వేదికలను ఆధారంగా చేసుకొని రైతాంగాన్ని ఆందోళన పరిచే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. అటువంటి వారికి చిన్న అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే మొట్టమొదటి ప్రాధాన్యమని తెలిపారు. ఇకముందు ఇటువంటి కట్టుకథలను ప్రారంభంలోనే కొట్టివేసే విధంగా సమాచారం ప్రతి ఒక్కరి దగ్గర అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారుల నుంచి నివేదిక కోరారు.

# డేంజర్ బెల్స్

## మూడు రోజులు ఎండలు దంచికొడతాయ్... బయటికి రావొద్దు

### మార్చి 2 వరకు జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ శాఖ

37 నుంచి 40 డిగ్రీలు నమోదయ్యే చాన్స్.. వేడి గాలుల కారణంగా పెరిగిన ఎండ తీవ్రత



**మహా :** రాష్ట్రంలో రానున్న ఐదు రోజులు ఎండలు దంచికొట్టే అవకాశం ఉందని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది. మార్చి 2 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 37 నుంచి 40 డిగ్రీల వరకు టెంపరేచర్ నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నది. హైదరాబాద్ లో ఈ మూడు రోజులు 34 నుంచి 37 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డ్ అవుతాయని చెప్పింది. వేడి గాలులు వీస్తున్నాయని, అందుకే ఎండల తీవ్రత పెరుగుతున్నదని వివరించింది. ఈ ఎండా కాలంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. బయటికెళ్లేటప్పుడు నీళ్లు, చల్లని ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపింది.

**ఉదయం 11 తర్వాత బయటికి వద్దు**

ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో చిన్నపిల్లలు, 65 ఏండ్లు దాటినవారు, గుండె జబ్బులు, ఆస్తమా, మానసిక వ్యాధులతో బాధపడుతున్న వారు బయటకు వెళ్లొద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. ఏవైనా పనులుంటే ఉదయం 11 గంటల్లోపు.. సాయంత్రం 4 గంటల తర్వాత పెట్టుకోవాలంటున్నారు. హై టెంపరేచర్, వీక్నెస్, హెడెక్, తీవ్రమైన దాహం, గొంతు ఎండిపోవడం, చర్మం పొడిబారడం, చెమటలు రాకపోవడం, చర్మం ఎర్రగా మారడం, శ్వాస సమస్యలు, హార్ట్ బీట్ పెరగడం, వికారం, వాంతులు, మూర్ఛ వంటి అనారోగ్య సమస్యలుంటే వడ దెబ్బ అని గ్రహించి ఆస్పత్రికి వెళ్లాలని కోరుతున్నారు.

**రోజూ 5 లీటర్ల నీళ్లు తాగాలి**

రోజుకు 5 లీటర్ల నీళ్లు తాగాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎండ వేడి వల్ల శరీరంలోని నీరంతా చెమట ద్వారా బయటికి వెళ్తుందని, బాడీలో నీటి శాతం బ్యాలెన్స్ గా ఉండాలంటే 5 లీటర్ల వాటర్ తాగాలంటున్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, చెరుకు రసం, నేచురల్ ఫ్రూట్ జ్యూస్ తీసుకోవడం ఆరోగ్యానికి మంచి దంటున్నారు. కూల్ డ్రింక్స్, ఫ్రైడ్ ఫుడ్ కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎండ వేడి లోపలికి రాకుండా మధ్యాహ్నం తలుపులు మూసి ఉంచాలని, సాయంత్రం లోపలి గాలంతా బయటికి వెళ్లేందుకు తలుపులు తెరవాలని చెప్తున్నారు. కాటన్ డ్రెస్సులు వేసుకోవాలని, దీంతో చెమట ద్వారా చర్మ వ్యాధులు రావని సూచిస్తున్నారు.

# హెచ్ సీయూలో ప్రమాదం

## కూలిన నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ .. 5 మందికి గాయాలు

**మహా:** హైదరాబాద్ యూనివర్సిటీలో నిర్మాణంలో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎక్స్టెన్షన్ కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు గాయపడ్డారు, వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, నిర్మాణంలో ఉన్న స్తంభాలు మరియు కాంక్రీట్ స్లాబ్‌లు కూలిపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణాలను తెలుసుకోవడానికి యూనివర్సిటీ అధికారులు మరియు స్థానిక పోలీస్ శాఖ సంయుక్తంగా దర్యాప్తు ప్రారంభించారు. నిర్మాణ నిబంధనలు పాటించడంలో ఏమైనా లోపాలు ఉన్నాయా అని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియజేసేందుకు అధికారులు త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేయనున్నారు.

# పోలింగ్ బూత్ లను సందర్శించిన కంది శ్రీనివాసరెడ్డి



**మహా బేల, జైనథ్ :** కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. బేల ,జైనథ్ మండల కేంద్రాలలో పోలింగ్ సరళిపై ఆరాతీశారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వారికి అవసరమైన సహకారాలు అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుపు బావుట ఎగురేస్తుందని, ఆ విశ్వాసం తమకు



ఉందని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు దాదాపు నెల రోజుల నుంచి ఎంతో కష్టపడి పనిచేశారని, విస్తృతంగా ప్రచారం చేపట్టారని, పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారని అన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారంలో దూసుకెళ్లారన్నారు. ఓటింగ్ సరళిని చూస్తే కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని, అందులో ఏమాత్రమూ సందేహంలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలు పెరగకుండా ఎన్నికల్లో కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ బేల, జైనథ్ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం కంది శ్రీనివాసరెడ్డి

- ప్రతిఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపు
- సొంత మండలం తాంసి లో ఓటువేసిన కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి





**ఆదిలాబాద్, మహా:** ప్రజాస్వామ్య పండుగలో ఓటే ఆయుధమని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య విజయానికి తోడ్పడాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆయన తన సొంత మండలం తాంసి మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్యూలైన్ లో నిలబడి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓటుహక్కును వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని, దాన్ని విధిగా, బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి పట్టభద్రులు సిద్దంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కృషి చేసిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఓటేయడానికి వచ్చిన సందర్భంలో తమ ప్రాంత వాసులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

# రంజాన్ పండుగపై సమీక్షా సమావేశం

- సమావేశంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు
- సమస్యలు తలెత్తకుండా అధికారులు చూడాలి
- అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు



**రంగారెడ్డి జిల్లా, మహా:** రంజాన్ పండుగ కోసం ఉన్నత స్థాయి అధికారులతో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా యంత్రాంగంలోని వివిధ శాఖల సీనియర్ అధికారులు, ముస్లిం మత పెద్దలు, మరియు రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ఈ సమావేశం యొక్క లక్ష్యం. పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా యంత్రాంగం అన్ని ప్రభుత్వ విభాగాలను సమావేశంలో ఆదేశించింది. ముఖ్యంగా విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత మరియు ఆరోగ్యం గురించి ఎటువంటి ఫిర్యాదులు అందకూడదని కోరారు. దీనికోసం, ప్రతి విభాగం చురుగ్గా మరియు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ మరియు సెహ్రీ సమయాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా మసీదులు, ఈద్గాలు మరియు ఇతర ప్రదేశాల చుట్టూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రోడ్లపై సరైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలి. రంజాన్ సందర్భంగా శాంతిభద్రతలను నిశితంగా పరిశీలించాలని సీనియర్ పోలీసు అధికారులను కోరారు. ముఖ్యంగా తరావీహ్, సెహ్రీ మరియు ఇఫ్తార్ సమయాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకూడదన్నారు. ముఖ్యమైన మార్కెట్లు మరియు మసీదుల దగ్గర ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరచాలని ట్రాఫిక్ పోలీసులకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి, తద్వారా ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు వారి సలహాలు మరియు సూచనలు జిల్లా యంత్రాంగానికి ఇవ్వడం జరిగింది. సమావేశం ముగింపులో, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పవిత్ర రంజాన్ మాసంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. మరియు స్థానిక పరిపాల విభాగం సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

## మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య



**వరంగల్, మహా:** వరంగల్ ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ కు చెందిన జక్కోజు శివ కృష్ణచారి, 31 సం, కూలీ పని చేస్తుండేవాడు. ఈ క్రమంలోనే తరచు మద్యం సేవిస్తూ మద్యానికి బానిసై రోజు ఇంట్లో భార్య తో గొడవ పడేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం సాయత్రం మృతుడి భార్య తల్లి ఇంటి ముందు కూర్చున్నప్పుడు మద్యం తాగి ఇంటికి వచ్చి ఇంటి లోపలికి వెళ్లి తలుపులు వేసుకొని పడుకున్నాడని అనుకోగా కొద్ది సేపటి తరువాత తలుపులు తీసుకుపోయే సరికి కిటికీలోంచి చూడగా ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని చనిపోయాడని మృతుడి భార్య జక్కోజు లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ. రాఘువేందర్ తెలిపారు.



## పన్ను వసూళ్లలో పురోగతి అవసరం

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, మహా:** గ్రేటర్ వరంగల్ నగరంలో పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధి 21వ డివిజన్ ఎల్బీనగర్ గురువారం కొనసాగుతున్న పన్ను వసూళ్ల తీరును కమిషనర్ ఆకస్మికంగా క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆర్ ఐ లు బిల్ కలెక్టర్ల వారిగా రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, ఖచ్చితంగా ప్రతిరోజు 100 వసూళ్లు జరపాలని, సుదీర్ఘకాలం పన్నులు చెల్లించకుండా ఉన్న యాజమాన్యాలకు రెడ్ నోటీసులు అందజేయాలని, బడా బాకాయి దారుల జాబితా అందుబాటు లో ఉంచుకొని బృందాలుగా వెళ్లి వసూళ్లు జరపాలని, పన్ను చెల్లించని మొండి బకాయిదారులకు హెచ్చరికలు జారీ చేయాలని , ఆర్వోలు పన్ను వసూళ్ల తీరును నిత్యం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి షహజాది బేగం, ఆర్ ఐ సోహైల్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

### కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్ దివాకర



**ములుగు, మహా :** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ములుగు జిల్లా వ్యాప్తంగా 92.83శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టీఎస్ వెల్లడించారు. గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో జిల్లాలో 9పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉపాధ్యాయులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. కేంద్రాల వద్ద పోలీసు శాఖ 144సెక్షన్ అమలు చయగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 628మందికి గాను 583మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ములుగులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా సీసీ కమాండ్ కంట్రోల్ ద్వారా ఎన్నికల సరళిని అదనపు కలెక్టర్ సీహెచ్.మహేదర్ జీ, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించారు. బండారుపల్లి రోడ్డులో పోలింగ్ కేంద్రానికి 100మీటర్ల దూరంలో ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబందించిన మద్ధతుదారులు టెంట్లు వేసుకొని పోలింగ్ చిట్టీలు, నెంబర్లను ఓటర్లకు తెలియజేశారు. ములుగుల ఎస్సై వెంకటేశ్వర్ రావు భద్రతా చర్యలను పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని ఆఫీసర్లకు సూచించారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి భారీ బందోబస్తు నడుమ జిల్లా కేంద్రానికి బాక్సులను తరలించారు. కాగా, గురువారం జరిగిన పోలింగ్ లో ములుగు మండలంలో 193 ఓట్లకు గాను 180మంది, వెంకటాపూర్ లో 40మందికి గాను 35, గోవిందరావుపేట్ లో 108మందికి గాను 102, తాడ్వాయిలో 65ఓట్లకు గాను 58, ఏటూరునాగారంలో 46కు గాను 44, కన్నాయిగూడెంలో 19ఓట్లకు గాను 18, మంగపేటలో 95ఓట్లకు గాను 88, వాజేడులో 33ఓట్లకు గాను 31, వెంకటాపురంలో 29ఓట్లకు గాను 27ఓట్లు నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

### పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

**వరంగల్, మహా :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు



యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు 94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

## వల్లపు వీరమ్మ మరణం వారి కుటుంబానికి తీరని లోటు

### ఎమ్మెల్యే మందుల సామేలు



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని దత్తప్పగూడెం గ్రామంలోని వల్లపు వీరమ్మ పార్థివదేహాన్ని కి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. వల్లపు వీరమ్మ అకాల మరణం వారి కుటుంబానికి తీరని బాధను మిగిల్చిందని, వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని , వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇటికాల రవీందర్, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది,

## జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్ల బావికి వెళ్లే రోడ్డులో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 161 లో ఎకరం 20 గుంటల భూమిని గత ప్రభుత్వం సర్వే చేయించి జర్నలిస్టులకు ఒక్కరికి 121 గజాల చొప్పున ఇంటి స్థలం కేటాయిస్తూ, వారికి అధికారికంగా పట్టాలు ఇచ్చినప్పటికీ కొన్ని సమస్యల కారణంగా అట్టి స్థలాలు జర్నలిస్టులకు నేటికీ అందకపోవడం తో వారు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మోత్కూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారా




నికి నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాలకులు చొరవ చూపకపోవడం శోచనీయమని విమర్శించారు. ఎలాంటి వేతనాలు లేకుండా పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి మంజూరైన ఇండ్ల స్థలాల విషయంలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి జర్నలిస్టులకు ప్లాట్లను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ చొరవ తీసుకొని సమస్య పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక ప్రజా ఉద్యమాలలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో పనిచేసేలా వారికి ఆరోగ్య శ్రీ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టి, అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషను కార్డులను వెంటనే మంజూరు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్ అయిన జర్నలిస్టులకు కేరళ, తమిళనాడు రాష్ట్రాల తరహాలో పింఛన్ పథకం ప్రవేశ పెట్టాలని, ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఫిలిం సిటీలోని ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

- 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చింది
- అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు
- ఇంటి స్థలాలు రానిచో మరో పోరాటానికి సిద్ధం
- సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**రంగారెడ్డి జిల్లా, మహా:** రామోజీ ఫిలిం సిటీలోని ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి బుగ్గరాములు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీ ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యంతోనే సమస్య పరిష్కరించకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు లేని పేదలు ఇంటి స్థలం కావాలని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని పోరాటం చేసిన సందర్భంగా 2007లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆనాడు పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇంటి పట్టాలు పేదల దగ్గర ఉంటే భూమి మాత్రం రామోజీ ఫిలిం సిటీ ఆధీనంలో ఉంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తుందన్నారు. పేదలకు కేటాయించిన ప్రభుత్వ భూమిలోకి వెళ్లకుండా ప్రహరి గోడలు నిర్మించి నక్ష రోడ్డును బంద్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సరైనది కాదన్నారు. 2007లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు లేని పేదలకు ఇంటి పట్టాలు ఇస్తే కెసిఆర్ ప్రభుత్వం రామోజీ ఫిలిం సిటీలో లక్ష నాగండ్లతో దున్నుతా అనే మాటలకే పరిమితమై రామోజీకి ఊడిగం చేశారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కనుక గతంలో పేదలకు ఇంటి పట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందని ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రామోజీ ఫిలిం సిటీ కబ్జాలో ఉన్న భూమిని లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫిలిం సిటీ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించకపోతే లబ్ధిదారులతో రామోజీ ఫిలిం సిటీ లో కబ్జాలోకి వెళ్లి గుడిసెలు వేయడానికి పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జగన్, తులసిగారి నరసింహ, గణేష్, మండల కమిటీ సభ్యులు చెరుకూరి నరసింహ, లింగస్వామి, ఆనంద్, జంగయ్య, ఆనంగంటి నరసింహ, ప్రభుదాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరోజే రూ.1,150 తగ్గిన బంగారం

## కిలో వెండిపైనా రూ.1000 క్షీణత..!



అంతర్జాతీయంగా బలహీన ధోరణులు నెలకొనడంతో దేశీయ బులియన్ మార్కెట్‌లో గురువారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,150 పతనమై రూ.88,200లకు చేరుకుంది. 99.5 శాతం స్వచ్ఛత గల తులం బంగారం ధర రూ.1,150 తగ్గి రూ.87,800 పలికింది. బుధవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం రూ.89,350, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.88,950 వద్ద స్థిర పడ్డాయి. గురువారం కిలో వెండి ధర రూ.1,000 క్షీణించి రూ.98,500లకు పతనమైంది. బుధవారం కిలో వెండి ధర రూ.99,500 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఏప్రిల్ డెలివరీ తులం ధర రూ. 554 పతనమై రూ.85,320లకు చేరుకుంది. "ఎంసీఎక్స్‌లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో బంగారం ధరలు బలహీన పడ్డాయి. ఫలితంగా తులం బంగారం ధర రూ. 85,000లకు పడిపోయింది. ముమ్ముందు రూ.84,800 స్థాయికి కూడా పతనం కావచ్చు' అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమొడిటీ అండ్ కరెన్సీ, వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 23.10 డాలర్లు తగ్గి 2,907.50 డాలర్లకు పడిపోయింది. మరోవైపు స్పాట్ గోల్డ్ ఔన్స్ బంగారం ధర 2,900 డాలర్ల దిగువన 2,892.95 డాలర్లకు చేరుకుంది. ఏప్రిల్ రెండో తేదీ నుంచి మెక్సికో, కెనడాలపై అమెరికా దిగుమతి సుంకాలు 25 శాతం పెరుగనున్న నేపథ్యంలో బంగారం, వెండిలకు ఇన్వెస్టర్ల నుంచి గిరాకీ పెరుగనున్నది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 32.47 డాలర్లుగా ఉంది.

# భారత్ మార్కెట్‌లోకి ఎంజీ కామెట్ బ్లాక్ స్టోర్మ్ ఎడిషన్..

## ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఎంజీ మోటార్స్ భారత్ మార్కెట్‌లోకి తన ఎంజీ కామెట్ బ్లాక్‌స్టోర్మ్ ఎడిషన్ కారును ఆవిష్కరించింది. హెక్టర్, గ్లోస్టర్, ఆస్టర్ తర్వాత ఎంజీ మోటార్స్ తీసుకొస్తున్న బ్లాక్ స్టోర్మ్ ఎడిషన్ ఎంజీ కామెంట్ నాలుగోది. టాప్ స్పెక్ ఎక్స్‌క్లూజివ్ ట్రిమ్ ఎంజీ కామెట్ బ్లాక్ స్టోర్మ్ ఎడిషన్ కారు ధర రూ.7.80 లక్షలు పలికింది. ఎంజీ కామెట్‌తో పోలిస్తే ఎంజీ కామెట్ బ్లాక్ స్టోర్మ్ ఎడిషన్కారు ధర రూ.30,000 వేలు ఎక్కువ పలుకుతుంది. ఆసక్తిగల కస్టమర్లు రూ.11 వేలు చెల్లించి బుక్ చేసుకోవచ్చు. బ్లాక్ బ్యాడ్జెస్, డార్క్ క్రోమ్‌తోపాటు స్టారీ బ్లాక్ కలర్ స్కీంతో ఎంజీ కామెట్ బ్లాక్ స్టోర్మ్ ఎడిషన్ కారు వస్తోంది. ఎల్ఈడీ డీఆర్ఎల్స్, అల్లాయ్ వీల్స్, డోర్లపై సైడ్ క్లాడింగ్ లోయర్ బంపర్ లిప్‌పై రెడ్ అసెంట్స్‌తోపాటు ఆల్ బ్లాక్ ఎక్స్‌టీరియర్ ఫీచర్లు ఉంటాయి. టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్, డ్రైవర్ ఇన్‌స్ట్రుమెంటేషన్ కోసం డ్యుయల్ 10.25 అంగుళాల డిస్‌ప్లేలు, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, మాన్యువల్ ఏసీ, కీలెస్ ఎంట్రీ, పవర్డ్ ఓఆర్వీఎంస్ ఉంటాయి. నాలుగు స్పీకర్లతో కూడిన అప్‌గ్రేడెడ్ మ్యూజిక్ సిస్టమ్ ఉంటుంది. ఎంజీ కామెట్ బ్లాక్ స్టోర్మ్ ఎడిషన్ కారు ప్రయాణికుల సేఫ్టీకి ప్రాధాన్యం ఇస్తుంది. అందుకోసం రెండు ఎయిర్ బ్యాగ్స్, రివర్స్ పార్కింగ్ కెమెరా, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబూషన్ (ఈబీడీ) తోపాటు యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్), ఐసో ఫిక్స్ చైల్డ్ సీట్ యాంకర్స్ ఉంటాయి. ఎంజీ కామెట్ బ్లాక్ స్టోర్మ్ కారు రేర్ వీల్ మౌంటెడ్ మోటార్‌తో వస్తున్నది. ఈ విద్యుత్ మోటార్ గరిష్ఠంగా 41 బీహెచ్‌పీ విద్యుత్, 110 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఈ కారులో 17.4 కిలోవాట్ల బ్యాటరీ ఉంటుంది. సింగిల్ చార్జింగ్‌తో ఈ కారు 230 కి.మీ దూరం ప్రయాణిస్తుంది.




# మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌తో

## రెండు శాంసంగ్ ఫోన్లు ఆవిష్కరణ.. ధర రూ.15వేల లోపే..!




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ భారత్ మార్కెట్‌లో రెండు గెలాక్సీ ఫోన్లు ఆవిష్కరించింది. వాటిల్లో శాంసంగ్ గెలాక్సీ ఎం 16 5జీ, శాంసంగ్ గెలాక్సీ ఎం06 5జీ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు రెండు మీడియాటెక్ డైమెన్సిటీ చిప్‌సెట్లు, 5000 ఎంఏహెచ్ సామర్థ్యం గల బ్యాటరీలతో ఉంటాయి. శాంసంగ్ గెలాక్సీ ఎం16 5జీ ఫోన్ 50మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా, శాంసంగ్ గెలాక్సీ ఎం06 5జీ ఫోన్ 50మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్‌తో వస్తోంది. శాంసంగ్ గెలాక్సీ ఎం16 5జీ ఫోన్‌లో ఆరేండ్ల పాటు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్ లభిస్తాయి. శాంసంగ్ గెలాక్సీ ఎం16 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.11,499, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.12,999, 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.14,499 పలుకుతుంది. సెలెక్టెడ్ బ్యాంకు కార్డులపై రూ.1000 డిస్కౌంట్ అందిస్తోంది. బ్లష్ పింక్, మింట్ గ్రీన్, థండర్ బ్లాక్ రంగుల్లో లభిస్తుంది. మార్చి ఐదో తేదీ నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. శాంసంగ్ గెలాక్సీ ఎం06 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ వేరియంట్ రూ.9,499, 6జీబీ ర్యామ్ విత్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 10,999 లకు లభిస్తాయి. సెలెక్టెడ్ బ్యాంకు డెబిట్ /క్రెడిట్ కార్డులపై రూ.500 డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఫోన్ బ్లేజింగ్ బ్లాక్, సాగే గ్రీన్ రంగుల్లో లభిస్తుంఇ. మార్చి ఏడో తేదీ నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. అమెజాన్ ద్వారా ఫోన్‌లు విక్రయిస్తారు. శాంసంగ్ గెలాక్సీ ఎం16 5జీ (Samsung Galaxy M16 5G) ఫోన్‌పై ఆరేండ్ల పాటు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తామని ధృవీకరించింది. శాంసంగ్ గెలాక్సీ ఎం06 5జీ (Samsung Galaxy M06 5G)ఫోన్‌పై నాలుగేండ్లు ఆండ్రాయిడ్, సెక్యూరిటీ అప్‌డేట్స్ అందిస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఎం16 5జీ (Samsung Galaxy M16 5G) ఫోన్ 6.7అంగుళాల ఫుల్ హెచ్‌డీ+ (1,080×2,340పిక్సెల్స్) సూపర్ అమోలెడ్ డిస్‌ప్లే, శాంసంగ్ గెలాక్సీ ఎం06 5జీ (Samsung Galaxy M06 5G) ఫోన్ 6.7 అంగుళాల హెచ్‌డీ+ (720×1,600పిక్సెల్స్) స్క్రీన్ కలిగి ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎం16 5జీ (Samsung Galaxy M16 5G), శాంసంగ్ గెలాక్సీ ఎం06 5జీ (Samsung Galaxy M06 5G) ఫోన్లు రెండూ మీడియాటెక్ డైమెన్సిటీ 6500(MediaTek Dimensity 6300) ప్రాసెసర్‌తో వస్తున్నాయి. శాంసంగ్ గెలాక్సీ ఎం16 5జీ (Samsung Galaxy M16 5G) ఫోన్ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్‌తో వస్తోంది. అందులో 50మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా, 5మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ లెన్స్ కెమెరా, 2 మెగా పిక్సెల్ మాక్రో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13మెగా పిక్సెల్స్ కెమెరా ఉంటాయి. ఇక శాంసంగ్ గెలాక్సీ ఎం06 5జీ (Samsung Galaxy M06 5G) ఫోన్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది. ఇందులో 50మెగా పిక్సెల్ వైడ్ యాంగిల్ లెన్స్ కెమెరా, 2మెగా పిక్సెల్ డెప్త్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. అథంటికేషన్ కోసం రెండు ఫోన్లలోనూ సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్లు ఉన్నాయి.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL




## అదో విఫలదేశం.. మాకు లెక్చర్ ఇచ్చే స్థాయిలో లేదు..

# పాకిస్థాన్‌కు గట్టి కౌంటర్ ఇచ్చిన భారత్

పొరుగుదేశం పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టి కౌంటర్ ఇచ్చింది. మాకు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో ఆ దేశం లేదని స్పష్టం చేసింది. మనుగడ కోసం అంతర్జాతీయ సహాయంపై ఆధారపడే ఓ విఫల దేశంగా పాకిస్థాన్‌ను అభివర్ణించింది. కాగా, అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై పాకిస్థాన్ తన అక్కసును వెళ్లగక్కుతూనే ఉంది. ఈ క్రమంలో జెనీవా వేదికగా జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి 58వ సమావేశంలో భారత్‌పై పాకిస్థాన్ తీవ్ర విమర్శలు చేసింది. జమ్ము కశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని పాక్ న్యాయ మంత్రి అజామ్ నజీర్ తరార్ ఆరోపించారు. ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. మాకు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో ఆ దేశం లేదని స్పష్టం చేసింది. భారత రాయబారి క్షితిజ్ త్యాగి మాట్లాడుతూ.. 'పాకిస్థాన్ నాయకులు, ప్రతినిధులు వారి సైనిక ఉగ్రవాద సమూహం నిర్దేశించిన అబద్ధాలను ప్రచారం చేయడం విచారకరం. ఇస్లామిక్ దేశాల కూటమిని తన వాణిగా మార్చుకుని దుర్వినియోగానికి పాల్పడి అపహాస్యం చేస్తోంది. మనుగడ కోసం అంతర్జాతీయ సహాయంపై ఆధారపడే ఓ విఫల దేశం వల్ల ఈ కౌన్సిల్ సమయం వృధా కావడం దురదృష్టకరం. పాకిస్థాన్ కపటత్వం, అమానవీయ చర్యలతో అసమర్థ పాలనను కొనసాగిస్తోంది. ఐరాస జాబితాలోని పలు ఉగ్రవాద సంస్థలకు ఆ దేశం ఆశ్రయం కల్పిస్తుంటే.. ప్రజాస్వామ్య పురోగతి, ప్రజలకు గౌరవాన్ని కల్పించడం వంటి వాటిపై భారత్ దృష్టి సారిస్తుంది. మా నుంచి పాకిస్థాన్ ఈ విలువలు నేర్చుకోవాలి. మాపై ఆరోపణలు మాని.. మీ దేశంలోని ప్రజలకు సుపరిపాలన అందించడంపై దృష్టి పెట్టాలి' అని వ్యాఖ్యానించారు. కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్‌లు ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమే అని త్యాగి స్పష్టం చేశారు. దశాబ్దాల తరబడి పాకిస్థాన్ ఉగ్రవాదం కారణంగా దెబ్బతిన్న ఆ రెండు ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తెచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మానవ హక్కుల ఉల్లంఘన, మైనారిటీలను హింసించడంతో సహా ప్రజాస్వామ్య విలువలను పాటించని దాయాది దేశం.. భారత్‌కు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో లేదంటూ చురకలంటించారు.

# సంపన్న వలసదారులకు గోల్డ్ కార్డులు..

## 44 కోట్లతో అమెరికా పౌరసత్వం పొందొచ్చు

### కోటి కార్డులు అమ్మనున్నట్లు ట్రంప్ ప్రకటన.. ఈబీ -5 ప్రోగ్రామ్ స్థానంలో కొత్త పథకం

**వాషింగ్టన్ :** అమెరికా పౌరసత్వాన్ని పొందాలని ఆశిస్తున్న సంపన్న విదేశీ వలసదారుల కోసం ఓ కొత్త పథకాన్ని తీసుకురానున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గోల్డ్ కార్డులను కొనుగోలు చేయడం ద్వారా అమెరికా పౌరసత్వాన్ని సులభంగా పొందే అవకాశాన్ని కల్పించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. 5 మిలియన్ డాలర్లకు (సుమారు రూ.44 కోట్లు) గోల్డ్ కార్డులను విక్రయించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ గోల్డ్ కార్డులు గ్రీన్ కార్డు నివాసంతో సమానమని, విదేశీయులు అమెరికన్ పౌరసత్వాన్ని పొందడానికి ఇది మార్గమని ట్రంప్ ప్రకటించారు. సుమారు 1 కోటి గోల్డ్ కార్డులను విక్రయిస్తామని ఆయన తెలిపారు. ఈ పథకం వల్ల దేశం ఎదుర్కొంటున్న రుణ భారం తొలగిపోతుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఈబీ5 ఇమిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డులు వస్తాయని ఆయన వివరించారు. ఈబీ5 వీసా కార్యక్రమం ద్వారా విదేశీ పెట్టుబడిదారులు తమ డబ్బును అమెరికాలో పెట్టుబడి పట్టడం ద్వారా ఉద్యోగాలు పొందడంతోపాటు ఉద్యోగలను సృష్టించవచ్చు. అంతేగాక శాశ్వత నివాస హోదాను కూడా పొందవచ్చు. అమెరికన్ వ్యాపారాలలో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చే విదేశీ సంపన్నులకు ఈబీ5 ప్రోగ్రామ్ కింద గ్రీన్ కార్డులను ప్రసాదిస్తారు. కాగా, ఈ ప్రోగ్రామ్‌ను రద్దు చేసి గోల్డ్ కార్డుల విక్రయాన్ని ప్రారంభించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. గోల్డ్ కార్డులకు 5 మిలియన్ డాలర్ల చొప్పున వెల కడుతున్నామని ఆయన చెప్పారు. ఇది గ్రీన్ కార్డు అధికారాలు కల్పించడంతోపాటు అమెరికా పౌరసత్వాన్ని పొందేందుకు దారి కాగలదని ఆయన తెలిపారు. మరో రెండు వారాలలో ఈ పథకానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ట్రంప్ తెలిపారు.




**ఈబీ-5 ప్రోగ్రామ్ పనికి మాలింది: లుట్నిక్**

అమెరికన్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ తీసుకువచ్చిన ఈబీ5 ఇమిగ్రెంట్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్‌ను అమెరికన్ కాంగ్రెస్ 1990లో ఆమోదించింది. విదేశీ పెట్టుబడిదారుల ద్వారా ఉపాధి కల్పన, మూలధన పెట్టుబడులు రాబట్టి అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అయితే ఈ కార్యక్రమాన్ని అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ మంగళవారం విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు.

**సామాన్య భారతీయుల ఆశలపై నీళ్లు**

సంపన్న విదేశీ పెట్టుబడిదారులను ఆకట్టుకునేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా గోల్డ్ కార్డ్ ప్రకటన గ్రీన్ కార్డు కోసం ఎన్నో ఏళ్లుగా ఆశగా నిరీక్షిస్తున్న భారతీయ ప్రొఫెషనల్స్‌ను మరింత నిరాశకు గురిచేసే అవకాశం కనపడుతోంది. అమెరికా రెసిడెన్సీ పొందేందుకు నేరుగా దారి చూపించే ఈ కొత్త పథకం భారతీయ కుబేరులు, వ్యాపార దిగ్గజాలకు మాత్రమే ఉపయోగపడే అవకాశం ఉంది. సుదీర్ఘ కాలంగా, కొన్ని సందర్భాలలో అనేక దశాబ్దాలుగా గ్రీన్ కార్డు కోసం వెయిటింగ్ లిస్టులో ఉన్న స్కిల్డ్ ప్రొఫెషనల్స్ కష్టాలు ఈ కొత్త పథకం వల్ల మరింత పెరిగే అవకాశం ఉంది. ఈబీ5 కింద దరఖాస్తుదారులు రుణాలు తీసుకోవడం లేదా నిధులు సమీకరించుకోవడానికి అవకాశం ఉండగా గోల్డ్ కార్డులను నగదు చెల్లింపు ద్వారా మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సామాన్య, మధ్య తరగతి భారతీయులకు ఈ పథకం అందుబాటులో ఉండే అవకాశం ఏమాత్రం లేదు.

# కాంగోలో అంతు చిక్కని వ్యాధితో 53 మంది మృతి

**కిన్షాస (కాంగో):** కాంగోలో అంతు చిక్కని వ్యాధి పౌరుల ప్రాణాలను బలి తీసుకుంటున్నది. దేశ వాయువ్య ప్రాంతంలో ఈ వ్యాధి బారిన పడి గత ఐదు వారాల వ్యవధిలో 50 మందికి పైగా మృతి చెందారు. తొలుత గబ్బిలాన్ని తిన్న ముగ్గురు పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. అనంతరం ఈ వ్యాధి విస్తరించి పలువురు మరణించారు. మొదట జ్వరం, వాంతులు, అంతర్గత రక్తస్రావం లక్షణాలు కన్పించే ఈ వ్యాధి బారిన పడ్డ వారిలో చాలా మంది 48 గంటల్లోనే మృతి చెందుతున్నారు. దేశంలో 419 కేసులు నమోదు కాగా, 53 మంది మరణించారు. తొలత బొలోకో అనే గ్రామంలో జనవరిలో ఈ వ్యాధి బయటపడింది.



# డెమొక్రాట్లు నన్ను చంపాలనుకుంటున్నారు

## ఎలాన్ మస్క్ తీవ్ర ఆరోపణ

**వాషింగ్టన్ :** ప్రపంచ బిలియనీర్, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ అమెరికాలోని విపక్ష పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు. డెమొక్రాట్లు తనను చంపాలని అనుకుంటున్నారని ఆయన తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్)లో తాను చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలు వారికి నచ్చడం లేదని, అలా చేసినందుకు వారు నన్ను చంపాలనుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల ఖజానాపై ఆర్థిక భారం తగ్గించే నెపంతో ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంది. బెదిరిస్తూ ఉద్యోగులకు ఈమెయిల్స్ పంపడం వంటి చర్యలను డెమోక్రాట్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో ఒక యువకుడు డోజ్‌కు సంబంధించి మస్క్‌కు మద్దతిస్తూ ఆయనను ఉద్దేశించి ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టాడు. దీనికి మస్క్ స్పందిస్తూ డెమొక్రాట్లు తనను చంపాల నుకుంటున్నారని ఆరోపణలు చేశారు.



# అమెరికా డీల్‌కు ఉక్రెయిన్ గ్రీన్ సిగ్నల్

## ఖనిజాల తవ్వకంపై 500 బిలియన్ డాలర్లకు ఓకే!

**అమెరికా :** అమెరికా, ఉక్రెయిన్ మధ్య ఖనిజాల ఒప్పందానికి రంగం సిద్ధమైంది. ఉక్రెయిన్‌లో ఖనిజాల తవ్వకం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అంగీకరించారు. రష్యాఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగిస్తామన్న ట్రంప్.. ఖనిజాల తవ్వకానికి సంబంధించిన ప్రతిపాదన చేశారు. మొదట్లో ట్రంప్ డీల్‌కు అంగీకరించని జెలెన్‌స్కీ..కొన్ని మార్పులతో పచ్చజెండా ఊపినట్టు ఒక అధికారి చెప్పారు. శుక్రవారం ఇరుదేశాల ప్రతినిధులు సంతకాలు చేసే అవకాశ ఉందని అంతర్జాతీయ మీడియాలు కథనాలు వస్తున్నాయి. వాషింగ్టన్‌లో జరిగే ఎంవోయూ కార్యక్రమంలో జెలెన్‌స్కీ కూడా పాల్గొంటారని తెలుస్తున్నది. ఈ ఒప్పందం 500 బిలియన్ డాలర్ల



డీల్ అని ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పేలా అమెరికా పెట్టుబడులు పెట్టడం, ఆర్థిక సాయం సహా వివిధ అంశాలు ఒప్పందంలో ఉన్నాయని తెలుస్తున్నది. ఈ ఒప్పందం కుదిరితే ఉక్రెయిన్‌లో సగం సహజ వనరులపై అమెరికా అధిపత్యం లభించే అవకాశాలు ఉన్నాయి.



# సల్మాన్ ఖాన్ సికందర్ టీజర్ రిలీజ్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'సికందర్'. జై హో సినిమా తర్వాత ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే మూవీ నుంచి గ్లింప్స్‌ను వదిలిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. "నాన్నమ్మ అతడికి సికందర్ అని పేరు పెట్టింది. తాత ఏమో సంజయ్ అని పెట్టాడు. కానీ ప్రజలు మాత్రం అతడిని రాజాసాబ్ అని పిలుస్తారు అంటూ టీజర్ మొదలైంది. ఈ టీజర్ చూస్తుంటే.. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఇక ఈ సినిమాను నడియాడ్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాడ్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు.



# రూ.400 కోట్ల క్లబ్‌లో ఛావా..

## ఆ రికార్డు అందుకున్న తొలి సినిమాగా రికార్డు

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ నటించిన ఛావా చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విడుదల రోజు నుంచే థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.300 కోట్ల వసూళ్లను దాటిన ఈ చిత్రం తాజాగా రూ.400 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ అయ్యింది. దీంతో ఈ ఏడాది ఈ ఘనతను అందుకున్న మొదటి చిత్రంగా ఛావా నిలిచింది. ఇక ఈ విషయాన్ని బాలీవుడ్ మూవీ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ ఎక్స్ ద్వారా వెల్లడించాడు. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్‌పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్‌జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. రష్మిక మందన్నా కథానాయికగా నటించింది. మరోవైపు ఇదే సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నారు మేకర్స్. టాలీవుడ్ టాప్ బ్యానర్ గీతా ఆర్ట్స్ ఈ సినిమాను తెలుగులో మార్చి 07న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది.

# ఇంటర్‌నేషనల్ లెవల్‌కి నాని..

## ఎనిమిది భాషల్లో ది ప్యారడైజ్



స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే హిట్ 3 సినిమాను విడుదలకు సిద్ధం చేసిన నాని తనకి దసరా లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో 'ది ప్యారడైజ్' అనే సినిమా చేయబోతున్నాడు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. ఇదిలావుంటే ఈ మూవీని ఎనిమిది భాషల్లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ అనౌన్స్‌మెంట్ టీజర్‌ని మార్చి 03న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తుండగా.. ఈ టీజర్ ఎనిమిది భాషల్లో(తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, కన్నడ, ఇంగ్లీష్, స్పానిష్) విడుదల కాబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన మార్చి 03నే ఇవ్వబోతున్నట్లు సమాచారం.

# రహస్య ప్రాంతంలో పోసాని విచారణ



ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తెలుగు చిత్ర పరిశ్రమలో వర్గ విభేదాలు సృష్టించేలా.. అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఫిర్యాదుపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో పోలీసులు ఆయనను బుధవారం హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. అనంతరం ఓబులవారిపల్లె తరలించారు. హైదరాబాద్ రాయదుర్గం మై హోమ్ భూజ అపార్ట్మెంట్‌లోని ఆయన నివాసానికి వెళ్ళిన ఓబులవారిపల్లె పోలీసులు పోసానిని అదుపులోకి తీసుకున్నారు. అయితే పోసానిపై పోలీసులు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న పోసానిని రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన తర్వాత కోర్టులో శ్రీ అన్నమయ్య జిల్లా రాజంపేట కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తుంది. అయితే పోసానిపై మొత్తం 11 కేసులు ఉన్నట్లు సమాచారం. ఇందులో బీఎన్ఎస్ 196,353 (2),111 రెడ్ విత్ 3 (3) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అంతకుముందు బుధవారం రాత్రి పోసాని అరెస్ట్ చేసే క్రమంలో అతడు పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. మీరెవరో నాకు తెలియదు. నేనెందుకు రావాలంటూ పోలీసులను ప్రశ్నించాడు. తనకు ఆరోగ్యం సరిగ్గా లేదని ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని.. నోటీసులు పంపితే ఆరోగ్యం కుదుటపడ్డాక పోలీసుల ముందు విచారణకు హాజరవుతానని పోసాని తెలిపాడు. సినీ పరిశ్రమలో వర్గ విభేదాలు సృష్టించేలా ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పోసానిపై జనసేన నేత జోగినేని మణి ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశాడు.





# ధోనీకి ఇదే చివరి ఐపీఎల్..?

## క్లారిటీ ఇచ్చిన మాజీ కెప్టెన్.. నెట్టింట ఇప్పుడు ఇదే వైరల్..!

భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ చెన్నైకి చేరుకున్నాడు. మార్చిలో మొదలవనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 కోసం డెన్‌కు చేరుకున్నాడని ఫ్రాంచైజీ పేర్కొంది. అయితే, ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అనే చర్చ సాగుతున్నది. ఈ విషయంలో మాజీ కెప్టెన్ సైతం క్లారిటీ ఇచ్చాడని పలువురు అభిమానులు పేర్కొంటున్నారు. ధోనీ తాను వేసుకున్న టీ షర్ట్‌తోనే.. తనకు ఇదే ఆఖరి ఐపీఎల్ అనే సందేశం ఇచ్చినట్లుగా పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. ఐపీఎల్ కోసం చెన్నైకి ధోనీ చేరుకున్నాడు. పటిష్ట భద్రత మధ్య విమానాశ్రయంలో నుంచి వస్తుండగా.. అందరి దృష్టి ధోనీ వేసుకున్న టీ షర్ట్‌పై ఉంది. ఆ టీ షర్ట్‌పై ఉన్న డిజైన్‌లో మోర్స్ కోడ్ ఉందని.. దానికి 'చివరిసారి' అని అర్థం చెబుతూ.. ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అంటూ సోషల్ మీడియాలో హాట్ చర్చ సాగుతున్నది. ఇదిలా ఉండగా.. ఇటీవల జియో హాట్‌స్టార్‌లో నటుడు సన్నీ డియోల్‌తో కలిసి చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌పాక్ మ్యాచ్‌ను చూశాడు. అంతకు ముందు సంజు సామ్సన్‌తో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఫిట్‌గా ఉండేందుకు.. రెండునెలల ఐపీఎల్‌కు కోసం సిద్ధంగా ఉండేందుకు చాలా కష్టపడాల్సి ఉంటుందని ధోనీ పేర్కొన్నాడు. తాను సంవత్సరానికి కొన్ని నెలలు మాత్రమే ఆడుతానని.. కానీ, తొలిసారి ఎలాగైతో ఆడానో.. అదే తరహాలోనే ఆస్వాదించాలనుకుంటున్నానని చెప్పాడు. గత ఆరు నుంచి ఎనిమిది నెలలు కష్టపడాల్సి ఉంటుందని.. ఎందుకంటే ఐపీఎల్ అత్యంత క్లిష్టమైన టోర్నీల్లో ఒకటని పేర్కొన్నాడు. మీ వయసు ఎంత అని ఎవరూ పట్టించుకోరని.. మీ వయసు ఎంత అయినా.. లీగ్‌లో స్థాయి తగ్గకూడదని.. అందుకే తన శారీరక, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుచుకునేందుకు తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. దేశం తరఫున ఆడడం తన కెరీర్‌లో ప్రేరణ అని పేర్కొన్నాడు. తాను పెద్దగా క్రికెట్‌కు గుర్తింపు లేని రాష్ట్రం నుంచి వచ్చానని.. తనకు ఒకసారి అవకాశం వచ్చినప్పుడు.. దేశానికి ప్రాతినిథ్యం వహించినప్పుడు తనకు గొప్ప గౌరవంగా అనిపించిందని ధోనీ పేర్కొన్నాడు. తనకు అవకాశం వచ్చిన తర్వాత మ్యాచ్‌లో గెలవడానికి ప్రయత్నిస్తున్న గెలిచే జట్టులో భాగం కావాలని కోరుకున్నానని.. అది పెద్ద టోర్నీ అయినా.. ద్వైపాక్షిక సిరీస్ అయినా.. మేము ఓ జట్టుగా గెవడానికి ప్రయత్నించామని చెప్పాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యానని.. కానీ క్రికెట్‌పై ప్రేమ ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని ధోనీ వివరించాడు.

# పాకిస్థాన్ వర్సెస్ బంగ్లాదేశ్ మ్యాచ్ రద్దు




రావల్పిండి: పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా రావల్పిండిలో ఇవాళ జరగాల్సిన గ్రూప్ ఏ మ్యాచ్ వర్షం వల్ల రద్దు అయ్యింది. ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో రెండు జట్లు చెరో పాయింట్ లభించింది. ఆతిథ్యదేశం పాకిస్థాన్ గ్రూపులో ఒక పాయింట్‌తో నాలుగవ స్థానంలో నిలిచింది. ఒక్క మ్యాచ్ కూడా నెగ్గకుండానే టోర్నీ నుంచి పాక్ నిష్క్రమించింది. న్యూజిలాండ్, ఇండియా చేతిలో ఓడిన పాక్ జట్టు.. తన చివరి మ్యాచ్‌లో సత్తా చాటనుకున్నది. కానీ వర్షం వల్ల ఆ అవకాశం దక్కలేదు. 2017లో చాంపియన్స్ ట్రోఫీ గెలిచి, ఈ సారి డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు టోర్నీలో చేదు అనుభవం మిగిలింది. పాకిస్థాన్ కన్నా ఉత్తమ నెట్ రన్‌రేట్ కలిగి ఉన్న బంగ్లాదేశ్ జట్టు గ్రూప్ ఏలో మూడవ స్థానంలో నిలిచింది. రావల్పిండిలో బుధవారం రాత్రి మొత్తం వర్షం కురిసింది. దీంతో మైదానం చిత్తడిగానే ఉన్నది. పలుమార్లు ఇవాళ అంపైర్లు .. పిచ్‌ను పరిశీలించినా.. ఆటకు అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. గ్రూపు ఏ నుంచి న్యూజిలాండ్, ఇండియా జట్లు సెమీఫైనల్లోకి ప్రవేశించాయి. ఆటగాళ్లలో అనుభవం లేకపోవడం వల్లే టోర్నీ నుంచి పాకిస్థాన్ త్వరగా నిష్క్రమించినట్లు తాత్కాలిక చీఫ్ సెలెక్టర్ అకీబ్ జావెద్ తెలిపారు. చాంపియన్స్ ట్రోఫీ గ్రూపు బీ నుంచి ఇంగ్లండ్ జట్టు ఔట్ అయ్యింది. అయితే సెమీస్‌లోకి వెళ్లేందుకు ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, సౌత్ ఆఫ్రికా పోటీపడుతున్నాయి.

# మళ్లీ ఐపీఎల్‌లోకి కెవిన్ పీటర్సన్..


## ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్‌కు కీలక బాధ్యతలు అప్పగించిన ఢిల్లీ క్యాపిటల్స్

ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ మరోసారి ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నది. ఈ మేరకు కేపీతో ఢిల్లీ క్యాపిటల్స్ ఒప్పందం చేసుకుంది. రాబోయే సీజన్‌కు మెంటర్‌గా వ్యవహరిస్తాడని పేర్కొంది. మెంటార్ రోల్‌లో కేపీ ఢిల్లీ జట్టును ముందుండి నడిపించనున్నాడు. ప్రస్తుతం ఢిల్లీ జట్టు హెడ్‌కోచ్‌గా హేమంగ్ బదానీ, అసిస్టెంట్ కోచ్‌గా మాథ్యూ మాట్, బౌలింగ్ కోచ్‌గా మునాఫ్ పటేల్, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా వేణు గోపాలరావు పని చేస్తున్నాడు. వీరందరితో కలిసి ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపు కోసం కేపీ వ్యూహాలు రచించనున్నాడు. గతంలో కేపీ తరఫున ఆటగాడిగా బరిలోకి దిగి దుమ్మురేపాడు ఈ ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్. ఆ తర్వాత కొద్దిరోజులు కామెంటేటర్‌గా అలరించాడు. గతంలో ఎప్పుడూ కోచింగ్ రోల్‌లో మాత్రం కనిపించలేదు. తొలిసారిగా కోచింగ్ టీమ్‌లో చేరనున్నాడు.కేపీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఐదు జట్ల తరఫున ఆడాడు. మొదట ఢిల్లీ డేర్ డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, డెక్కన్ చార్జెస్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రైజింగ్ పుణే సూపర్‌జెయింట్స్ తరఫున ఐపీఎల్ ఆడాడు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ ఈ ఏడాది మార్చి 22న మొదలుకానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఐపీఎల్ 18వ సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసింది. ఢిల్లీ క్యాపిట్స్ జట్టు తొలి మ్యాచ్‌ను మార్చి 24న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనున్నది. ప్రస్తుతం ఢిల్లీ జట్టు యాజమాన్యం కెప్టెన్‌ను నియమించే పనిలో పడింది. గత సీజన్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన రిషబ్ పంత్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పంత్ స్థానంలో బాధ్యతలు ఎవరికి అప్పగించాలని చూస్తున్నది. అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్ కెప్టెన్ రేసులో ముందువరుసలో ఉన్నారు.



# కబడ్డీ ప్లేయర్ దీపక్ హుడాపై వరకట్న వేధింపుల కేసు పెట్టిన మాజీ బాక్సింగ్ వరల్డ్ చాంపియన్ స్వీటీ బోరా..

అర్జున అవార్డు గ్రహీత, బాక్సింగ్‌లో మాజీ ప్రపంచ చాంపియన్ అయిన స్వీటీ బోరా వరకట్న వేధింపులను ఎదుర్కొన్నారు. ఈ మేరకు ఆమె భర్త, ఆసియా క్రీడల్లో కాంస్య పతక విజేత అయిన దీపక్ హుడాపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. భర్తతో అతని కుటుంబం వరకట్నం కోసం తనను కొట్టారని స్వీటీ ఆరోపించింది. వీరిద్దరూ 2022లో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. హర్యానాలోని హిసార్‌లో హుడాపై స్వీట్ కేసు పెట్టింది. ఈ విషయంపై హిసార్ వుమెన్స్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో సీమా మాట్లాడుతూ స్వీటీ బోరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె భర్త దీపక్ హుడాపై ఈ నెల 25న ఎఫ్ఐఆర్ నమోదైందని తెలిపారు. విచారణ కోసం రావాలని రెండుమాడుసార్లు నోటీసులు ఇచ్చినా.. అతను రాలేదని తెలిపారు. అయితే, హుడాను సంప్రదించగా.. ఆరోగ్యం బాగా లేదని చెప్పినట్లు ఓ నివేదిక పేర్కొంది. తాను స్ట్రోక్ బారినపడ్డానని.. దాంతో హాజరుకాలేకపోయినట్లు జాతీయ మీడియా నివేదిక పేర్కొంది. తాను తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్తానని.. తాను మాత్రం భార్యకు వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయనని తెలిపాడు. దీనిపై స్వీటీని సంప్రదించగా.. స్పందించేందుకు నిరాకరించింది. హుడాపై వచ్చిన ఆరోపణలపై మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ.. అదనపు వరకట్నం కోసం వేధింపులకు పాల్పడడంతో పాటు దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. లగ్జరీ కారు డిమాండ్ చేశాడని.. అది నెరవేరడంతో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని.. ఎస్‌హెచ్‌వో తెలిపారు. స్వీటీ ఫిర్యాదు మేరకు సెక్షన్ 85 కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇదిలా ఉండగా.. దీపక్ హుడా 2024 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో రోహ్‌తక్ జిల్లాలోని మెహం నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. 2016 దక్షిణాసియా క్రీడల్లో బంగారు పతకం, 2014 ఆసియా క్రీడల్లో కాంస్య పతకం సాధించిన భారత కబడ్డీ జట్టు హుడా సభ్యుడు. ప్రో కబడ్డీ లీగ్‌లో సైతం పాల్గొన్నాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com